RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU

TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER

PUBLISHED FROM VISAKHAPATNAM

₹ : 5

Call : 9346960601
9866113513.

సంపుటి : 11 సంచిక : 18 2017 మే 1-15 పేజీలు : 8

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో 11 వ. సంవత్సరం

CHRISTAVANAADU, P B NO. : 2, ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. WhatsApp : 8333012184
● www.christavanaadu.weebly.com ● www.christavanaadu.com ● www.facebook.com/christavanaadu
● christavanaadu@gmail.com ● mail@christavanaadu.com ● info@christavanaadu.com ● christavanaadu1@yahoo.co.in

**Living Word Theological College**

*Admissions are in progress*

Contact for more information and for prospectus at office :
# 101, YMCA Complex,
S.D. Road
Sec'bad - 3. T.S.
040-27804433



Director : Dr.Dhana Raju Kota




ఇశ్రాయేలు విమోచకుడును 'పరిశుద్ధ దేవుడు'నగు యెహోవా. ★

'దేవుడు' అన్న పదమే నేడనేక చోట్ల వివాదాస్పదంగా కన్పడుతోంది. కులానికో దేవుడు. మతానికో దేవుడు. సమ్మతిస్తే మంచి సాక్ష్యంలేనోళ్లను సహితం దేవుళ్లుగా నిరూపించుటకు వెనుకాడని వారెందరో కన్పడుతుంటారు. ఇంకా తరచి తరచి పరీక్షిస్తే వీధికో దేవుడు, దేవత అంటూ మరెందరో కన్పడతారు. దేవుళ్ల పేరున చరిత్రలో జరిగిన మారణహోమాలు మనకు తెలియనివి కావు. ఇప్పటికీ అవి అనేక చోట్ల జరుగుతున్నాయని వింటుంటాం. మీడియాలో చూస్తుంటాం. ఇప్పుడు మనమాలోతుల్లోకి వెళొద్దుగాని 'దేవుడు' అంటే ఎవరు? ఎలా ఉంటారు? అన్న దానికి బైబిల్ ఎంత బాగా చెప్పిందో ఓసారి చూడాలి, ఆలోచంచాలి. బైబిలిచ్చే సాక్ష్యమేంటో కొంతలో కొంతైనా తెలుసుకోవాలి. 2లో



చాలా చిన్నపనైనా సవ్యంగా చేస్తే మంచి ఫలితం లభిస్తుంది.
-స్వామి వివేకానంద



పరిశుద్ధ గ్రంథంలో మూటలు మూటలున్నాయి దేవుని మాటలు. అవి చదవడమే కాదు వాటిని నమ్మాలి.
-డా.జాయ్ చెరియన్
హైద్రాబాద్.



మనిషిగా పుట్టడం తేలికే, మనిషిగా బ్రతకడం కష్టం.
- తనికెళ్లభరణి
మిథునం చిత్రంలో

## శ్రీమతి మనోహరమ్మ ప్రభువునందు నిద్రించి అప్పుడే ఏడాది గడిచిందా!

విజయనగరం 'సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్' సెక్రటరీ 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ తల్లి, బాప్టిస్టు సంఘ నాయకులు 'సిమ్స్‌రత్న' నోబుల్‌జాన్ (లేటు) శ్రీమతి అయిన మనోహరమ్మ ప్రభువునందు నిద్రించి అప్పుడే ఏడాది గడిచిందాయని సంఘస్తులు, స్థానిక పాస్టర్లు, నాయకులు ఆశ్చర్యపోతున్నారు. అవును ఆమె మరణించి ఏడాదైనా వారికి మాత్రం నిన్నలానే ఉంటుంది. అందుక్కారణం – సంఘానికి సమాజానికి ఆమె అందించిన సేవలే! ఈ సందర్భాన సిమ్స్ సంఘంలో 7వ, తేదీన జ్ఞాపకార్థ కూడికను ఏర్పాటు చేసారు కుటుంబీకులు.




శ్రీమతి మనోహరమ్మ గారిని గురించి గతేడాది ప్రత్యేక సంచికలా 'క్రైస్తవనాడు' వచ్చిందన్న సంగతి పాఠకులకు విదితమే - ఎడిటర్.



## ప్రజా సేవలో... రావెలకు విరామం! ప్రభు సేవలో... ముందుకెళ్లేందుకో అవకాశం!!

ప్రభుసేవే.. ప్రజా సేవకు ద్వారం తెరుస్తుందన్నది పరిశుద్ధగ్రంథమిచ్చే సాక్ష్యం. అది రావెలకిషోర్ బాబు జీవితంలో నెరవేరిందని క్రైస్తవులు సంతోషించారు. నాకు తెలిసి ఆయన ప్రసంగీకులు. యేసుని గురించిన బోధలెన్నో అప్పట్లోనే (క్రీ.శ.2011 అనుకుంటా) యూట్యూబ్‌లో ఉన్నాయని ఆయన నాకు చూపించారు. (మిగతా 4లో)



జి.విజయరాజు



'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్

## 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ సపోర్ట్ మాకెంతో ఆదరణ

– జి.విజయరాజు

8లో

'క్రైస్తవనాడు' పేపర్ ఎడిటర్
బ్రదర్ వై.కనకరాజు, మంగమ్మ దంపతులకు



పెండ్లిరోజు శుభాభినందనలు
(మే 10, 1985-2017)

– ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర కాపర్లు, విశ్వాసులు, బంధువులు, స్నేహితులు.

## ఓఫీర్ దుర్బోధలను బట్టబయలు చేస్తాం : బ్రదర్ వైకెయార్



జ్ఞానమని చెప్పి అబద్ధాలెన్నో జొప్పించి ఇష్టానుసార రచనలు చేస్తూ పుస్తకాలు ముద్రించారు ఓఫీర్! పైగా అవన్నీ దేవుడే తనకు చూపించారనీ, రాయమన్నారనీ చెప్పేసుకొంటున్నారు. దాన్ని గుడ్డిగా నమ్మేస్తూ ఆయనకే 'ఫాలోవర్సు' ఉండుట విడ్డూరం! ఆ 'ఫాలోవర్సు' ను ఖండిస్తూ మీరు ఫాలో చేయాల్సింది నన్నుకాదు యేసుని అని చెప్పే మనసూ, జ్ఞానము ఆయనకు లేకుండుట కడు విడ్డూరం!! అని అనుకుంటున్నారు తెలుగురాష్ట్రాల్లో అనేకమంది సేవకులు, విశ్వాసులు. అమాయక విశ్వాసుల్ని తమ మాటల చాతుర్యంతో బోల్తాకొట్టిస్తూ కోట్లకు పడగలెత్తిన వారున్నారనీ వింటున్నాం. (మిగతా 2లో)



## వాగ్దాన కార్డు.. మనం చేయాల్సింది?

2లో

## కలుపు మొక్కల్ని ఏరేయుడమూ పరిచర్యే!

2లో



## 'రన్ ఫర్ జీసస్?!'

గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమంపై అనేక వివాదాలు లేవనెత్తుతున్నారు తెలుగురాష్ట్రాల్లో సేవకులతోబాటు విశ్వాసులు కూడాను. ఆ కార్యక్రమంపై లేఖనానుసారమైన ...వివరణ ఈనెల 16-31 'క్రైస్తవనాడు'లో పాఠకులు చదువగలరు. అనివార్య కారణాలవలన ఈ పేపర్లో ఇవ్వలేకపోతున్నాం. పాఠకులు ఎప్పటివలే సహకరించగలరు - ఎడిటర్.

## విశాఖ పెద్దలు ఏకం కానున్నారా!

- ❒ సేవకులకు సహకరించాలనుకుంటున్నారా?
- ❒ అందుకోసం మళ్లీ ఓ 'వేదిక' ఏర్పాటు చేయనున్నారా?

అవునన్నదానికి రుజువుగానే ఈమధ్యే విశాఖ ఎంవిపి కాలనీలో ఓ కూటమిని స్థానిక పెద్దలు ఏర్పాటు చేసారని తెలిసింది. ఏవేవో ప్రణాళికలేస్తూ సేవకులకు, విశ్వాసులకు తామెలా సహకారంగా ఉండాలనుకుంటున్నామో వారు తెలిపారనీ తెలుస్తోంది. దీనిపై నాడు పాల్గొన్న సేవకులే రకరకాలుగా మాట్లాడుకొంటూ చర్చలూ జరిపారనీ వింటున్నాం. వాటి వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో వీలునుబట్టి అందించగలం.



**ప్రొఫెసర్ పి.శామ్ కుమార్** 9 666 444 222
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో
నిరీక్షణ టి.వి.లో ప్రతిరోజు మధ్యాహ్నం 1:30 ని॥ లకు
వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

1-15 మే 2017

# వాగ్ధాన కార్డు.. మనం చేయాల్సింది?


బ్రదర్ పి.జోషి, (హైద్రాబాద్)

**యే**సయ్య పుట్టుకను, మరణాన్ని, పునరుత్థానాన్ని జ్ఞాపకం చేసుకోవడం మంచిది. చాలామంది గత సంవత్సరం వాగ్ధానకార్డు తీసుకొనే ఉంటారు. అది ఎక్కడ ఉంది? ఈ సం॥ కూడ తీసికొనే ఉంటారు. దాన్ని ఆ రాత్రి గాని ప్రొద్దునగాని ఊరందరికి చూపెట్టే ఉంటారు. ఇక అంతే మరలా నూతన సంవత్సరానికే. ఇది ఆచారము, అలవాటు కాకూడదు. దేవుని వాక్యమంతా వాగ్ధానాలే. 'గ్రంథవాగ్ధానంబులన్ని నావి' అని పాడుతాము కదా! యేదో గుడిలో ఒక వాగ్ధానము కార్డు తీసుకుంటే ఏమవుతుంది. నేను ఈ రీతిగా వ్రాయడంలో ఒక ముఖ్య ఉద్దేశము ఏమనగా దీనిని మనము ఆచారము, అలవాటు చేయకూడదు. ఈ రీతిగా వ్రాసినందుకు నన్ను క్షమించండి.

**(యేసు అనుచరులు పుస్తకంలో బ్రదర్ పి.జోషి (హైద్రాబాద్) రాసిన సంపాదకియంలో కొంత భాగాన్ని పాఠకులకు ఇలా అందించాం - ఎడిటర్)**

**(మొదటిపేజీ తరువాయి)** ఓ మనిషి మానవతా దృక్పథంతో మరో మనిషికి సాయం చేస్తే ఆ మనిషిని దేవునితో పోల్చుట చూస్తున్నాం. ఆపదల్లో ఆదుకున్న వారినీ దేవునితో సమానం చేసి మాట్లాడుటా తెల్సిందే. "ఓ మనిషిని 'దేవుడులాంటివారు' అని పోల్చతగునేమోగాని దేవుడనతగదు." అవునా కాదో మీరాలోచించాలి.

దేవుడు 'పరిశుద్ధుడు' అని ఘంటాపథంగా బైబిలు చెబుతుంది. 'పరిశుద్ధుడు' అని ఓ మనిషి తన జీవితకాలమంతటిలోను పిలిపించుకోలేడు.. పిలిపించుకోరాదు. ఎందుకంటే ఇంకా జీవించి ఉన్నాడు కాబట్టి చనిపోయేలోపు ఆ మనిషి జీవితం ఎలా ఉంటుందో ఎరుగుట జరిగే పని కాదు. పరిశుద్ధత పోగొట్టుకొనే అవకాశం జీవితంలో ఏక్షణమైనా సంభవించవచ్చు. ఇది నమ్మక తప్పదెవరైనా! అందువల్లే యేసుక్రీస్తు జీవించిన దినాల్లో ఓ వ్యక్తి యేసుని 'సద్బోధకుడా' అని సంభోధిస్తే ఆయన ఒప్పలేదు. దేవుడొక్కడే 'సత్పురుషుడని' యేసు ఆ వ్యక్తికి చెబుతూ అక్కడున్న వారికావిషయాన్ని తేటతెల్లం చేసినట్లు బైబిల్లో చదువగలం. అప్పటి వరకు ఎటువంటి మచ్చా తన జీవితంలో లేకున్నా ఆ పిలుపును యేసు ఒప్పలేదు. అందుక్కారణం.? ఆయనప్పటికీ జీవించే ఉన్నారు. ఎవరైనా మనల్ని అలా పిలిచినా మనమా ఘనత దేవునికే ఆపాదించాలని దానివల్ల లోకానికో పాఠం నేర్పారు యేసు. అదే మాకు మాదిరి.

మరణము వరకు పరిశుద్ధత కలిగిజీవించారు యేసు. అది అసామాన్యమైన సంగతి. అది ఆయనకే చెల్లింది. చరిత్రలో ఇప్పటివరకు అలా జీవించిన వారెవరూ ఉన్నట్లు దాఖలాలు లేవు. 'మంచిగా జీవించుట వేరు. 'పరిశుద్ధత' కలిగి జీవించుట వేరన్నది గ్రహించాలి.' యేసు మంచిగా జీవించారు. గొప్పగా జీవించారు. మరి ముఖ్యంగా ఎంతో కష్టతరమైన పరిశుద్ధ జీవన విధానాన్ని లోకానికి కన్పరచారు. బైబిలు ద్వారా సాక్ష్యమిచ్చారు.


దైవాంశసంభూతులంటూ ఆస్తులు, విల్లాలు, విలాసవంతమైన రాజప్రసాదాల వంటి స్థిరాస్తులు, చరాస్తులు కూర్చుకొనే వారెందరి గురించో మనం విన్నాం.. వింటున్నాం. ఆధ్యాత్మిక ముసుగులో ఆస్తుల సంపాదనకే అధిక ప్రాధాన్యమిస్తున్న వారినీ చూస్తున్నాం. అందు అన్ని మతాల వారూ ఉన్నారు. క్రైస్తవులని పించుకొంటున్న వారికీ మినహాయింపులేదుకాని యేసు మాత్రం లేరు. ఆయనకున్న అప్పటి శిష్యులూ లేరని బైబిల్లో వ్రాయబడినవే రుజువు పరుస్తాయి. విశ్వసృష్టే దేవునిది. అందు భూగోళం ఓ చిన్న గ్రహం. ఆ గ్రహంలో కొన్ని ఎకరాల భూమి ఆయనకు అవసరమా? అలాగే వజ్రవైఢూర్యాలు, బంగారం, తదితర వస్తువులు ఆయనకెందుకు? ఆలోచించాలి! అవేవీ ఆయనకు అక్కర్లేదు. అవన్నీ పిల్లలమైన మన కోసమే. లోకాన ఉన్నవారందరూ ఆయన పిల్లలే. ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ అన్న భావన మనుష్యుల్లోనేగాని దేవునిలో లేదు. ఆయనకు అందరూ సమానమే. అట్టి దేవున్ని తన శరీరమందు బ్రతుకుకాలంలో యేసు చూపారు. నన్ను చూస్తే ఆయన్ను చూచినట్లేనని దేవుని గురించి చెప్పారు. నా ప్రియకుమారుడు అని దేవునిచే పిలువబడ్డారు. మా బోటివారనేకులచే కొనియాడ బడుచున్నారు. మరనేకులకు ప్రకటించబడుచున్నారు. తన్ను అంగీకరించిన వారందర్నీ తన స్వరూపానికి మార్చు కొనేందుకు బైబిలు వాక్య సారాంశంగా మా చెంత ఉన్నారు. మా హృదయాన నిండుతూ మమ్మల్నీ దినదినానికి ఆ సారాంశమే మార్పుకు గురిచేస్తుంది. లోకానికి కన్పరుస్తుంది. వాటిని చదివిగ్రహించి ఆచరణలో చూపేవారే క్రైస్తవులు. ఆచరణే మమ్మల్ని ఆయన మార్గాన నడిపిస్తుంది. తుదకు ఆయనలా మారుస్తుందన్నది బైబిలు భరోసా. క్రైస్తవులందరి ప్రగాఢ నమ్మకం. మమ్మల్ని దేవుని యెదుట పరిశుద్ధులుగా ఆ యేసు మాటలు, చేతలే నిలబెడతాయి. మాకు భయం కల్గించేవి ఆయన మాటలే. 'నేను పరిశుద్ధుడను మీరును పరిశుద్ధులుగా ఉండాలన్నారు'. అలాగే నాడున్న సమాజాన్ని 'నాలో పాపముందని మీలో ఎవడు స్థాపించును' అనీ ప్రశ్నించారు. పై రెండు మాటలు మమ్మల్ని ఎంతో భయానికి గురిచేస్తుంటాయి. అలా అనేందుకు ఎంత దమ్ముండాలి? ఎంత నిబద్ధత కలిగి జీవించాలి. ఆ మాదిరి చూపాలంటే మేము అలా ప్రశ్నించాలిగా? అందుకే యేసు మాటలు కొన్ని మమ్మల్ని భయపెడుతుంటాయి. దేవునిలో 'భయభక్తులు' కలిగి ఉండేట్లు చేస్తుంటాయన్నది నిస్సందేహం.




యేసులా ఈ లోకాన ఎవడూ ఎప్పుడూ ఎక్కడా పై విధంగా ప్రశ్నించలేదని మేం వింటుంటే మా ఆశ్చర్యానికి, ఆనందానికి అవధులే ఉండవు. అందుకే యేసుక్రీస్తుని బైబిలును బట్టి 'పరిశుద్ధుడైన దేవునిగా' పూజిస్తుంటాం. ఆ పరిశుద్ధుడైన దేవుని మరనేకులకు పరిచయం చేస్తుంటాం.. ప్రకటిస్తుంటాం. అది ఆయన తన్ను వెంబడించే వారికి అప్పగించిన 'పని' అని బైబిలు చెబుతుంది. 'పని'వాడు జీతానికి పాత్రుడన్నారాయన. అందుకే ఆ పని నెరవేర్చుటకే క్రైస్తవుల ఆరాటం..పోరాటం. ఆయనే మా విమోచకుడు. అందుకు 'దేవునికి స్తోత్రము'.

మన ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామములతో వర్ణిస్తూ వ్రాసే బాగ్యాన్ని మాకు కలిగిస్తున్న 'దేవునికి స్తోత్రము'. ఇలా క్రైస్తవేతరులకు సువార్తలా, క్రైస్తవులకు ఓ పాఠంలా ఉన్న రచనలు ఇప్పటి వరకు రాష్ట్రంలో మరే పేపర్లోను చూడలేదని పాఠకులైన మీరంటున్నప్పుడు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తుంటాం. ఈ రచనల్లో క్రైస్తవేత్తరులకు సంబంధించిన గ్రంథాల, వారి విశ్వాశాల జోలికి గాని వెళ్లకుండుట ఓ ప్రత్యేకతన్నది మీరిస్తున్న కితాబే. రాబోవు దినాల్లోను ఇలా మరిన్ని రచనలు చేసేట్లు మా కొరకు మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం.

# కలుపు మొక్కల్ని ఏరేయుడమూ పరిచర్యే!


రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

వికృతమైన గొంగళిపురుగు మహా సౌందర్యానికి మారు పేరైన సీతాకోక చిలుకగా మారటం దేవుని సృష్టిలో ఒక అద్భుతం. అయితే ఒక పాపిని దేవుడు నీతిమంతునిగా మార్చడం అంతకన్నా మహాద్భుతం. గొంగళి పురుగుది ఒక ఆకును లేదా మహా అయితే ఒక చెట్టు, దాని కొమ్మలను ఆశ్రయం చేసుకుని బ్రతికే ఎంతో పరిమితమైన ప్రపంచం. పైగా దానిది తనకు ఆశ్రయంగా, అనుకూలంగా ఉన్న ఆకులనే తినేసి పాడుచేసే అత్యంత విధ్వంసకపూర్వమైన స్వభావం, చూడగానే ఒళ్ళు జలదరించే స్వరూపం. అయితే విశ్వమంతా నాదేనన్నట్టుగా స్వేచ్ఛగా ఎగురుతూ సృష్టికే అందాన్నిచ్చే సుందర రూపం, సువిశాల దృక్పథం సీతాకోక చిలుకది. పైగా తాను పలకరించే ప్రతి పూవుకూ పుప్పొడి బహుమానిలిచ్చి సృష్టిలో పునరుత్పత్తి ప్రక్రియకు దోహదం చేసే సృజనాత్మకమైన ప్రయోజనకరమైన జీవితం కూడా. యేసుక్రీస్తు లోనికి వచ్చిన ప్రతి వ్యక్తి అలాంటి 'నూతన సృష్టి' అని బైబిల్ చెబుతోంది (2 కొరింథి.5:17).


క్రైస్తవులను చంపడమే ధ్యేయంగా బతికిన సౌలు అనే వ్యక్తి యేసు ప్రభువు ప్రేమను చవిచూసిన తరువాత ఆ యేసు కొరకే తన జీవితాన్ని అంకితం చేసుకొని, అనేక దేశాలలో చర్చిలు స్థాపించిన పౌలుగా మారడమంటే నూతన సృష్టే కదా! యేసు ఎవరో తనకు తెలియదని అబద్ధాలాడిన పేతురు అదే నోటితో సత్య సువార్తను ప్రకటించి తాను ప్రేమించిన దేవుని కోసం దివారాత్రాలు శ్రమించి చివరికి 'హతసాక్షి' కావడం నూతనసృష్టి కాదా? పరమలోభిగా లోకం ముద్రవేసిన జక్కయ్య అనే వ్యక్తి యేసుప్రభువు వారి ప్రేమతో పులకరించిపోయి తన ఆస్తినంతటినీ పేదలకు పంచిపెట్టిన మహాదాతగా మారటం నిజంగా నూతన సృష్టి కాదా? బైబిలు నిండా, క్రైస్తవ చరిత్ర నిండా ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు. యేసుప్రభువు వారి ప్రేమామృతాన్ని చవిచూసిన వారి జీవితాలు అనూహ్యమైన మార్పునకు గురవుతాయి. సీతాకోక చిలుకలాగే ఆనందమయంగా, ఆశీర్వాదకరంగా, ఆత్మీయ సౌందర్యంతో అవి పరివర్తనం చెందుతాయి. సంకుచితత్వం పోయి, సర్వమానవ సోదరభావం, స్వార్థం స్థానంలో దాతృత్వం, త్యాగ స్వభావం, పదిమందికీ ఉపయోగకరంగా ఉండాలనే తపన ప్రతి విశ్వాసి జీవితంలోను చోటు చేసుకొంటుంది. మనపూర్వస్థితి అయిన గొంగళిపురుగు స్వభావం, దేవునిలోనికి వచ్చిన తరువాత ఎంతవరకు అంతరించిపోతోందనేదే, దేవునిలో మనం ఎంతగా ఎదుగుతున్నామనడానికి నిజమైన కొలబద్ద. పై పై మార్పులకు అతీతమైన మౌలిక మార్పులు మన స్వభావంలో రావడమే మనం విశ్వాసులమయ్యామనడానికి నిజమైన రుజువు. నాణేనికున్నట్టే ప్రభువు కోసం చేసే పరిచర్యకు కూడా రెండు ముఖాలుంటాయి. ఆయన మనల్ని ఒకవైపు నిత్యత్వం కోసం పరలోక పౌరులుగా హెచ్చిస్తూనే మరోవైపు మన ప్రాచీన స్వభావాన్ని మార్చి వినూత్నమైన, తనదే అయిన స్వరూప స్వభావాల్ని మనలో తీర్చిదిద్దుతూ లోకానికి ఆశీర్వాదకరంగా మార్చుతాడు.

ఇక్కడ ఒకటే ప్రమాదం ఉంది. పైకి సీతాకోక చిలుకలా అందంగా కనిపించినా అంతరంగంలో వికృతమైన గొంగళి పురుగు స్వభావాన్నే కలిగి ఉండే వేషధారుల కారణంగానే సంఘంలో దేవుని కార్యాలు నిర్వీర్యమవుతున్నాయి. సూటు, బూటు, టై ధరించి ఆదివారం నాడు చేతిలో బైబిల్‌తో ప్రవచనాలు చెబుతూ లోలోపల మాత్రం అనాచరణీయంగా ఉంటూ, స్వార్థం, దౌర్జన్యం, అబద్ధాలు, వ్యభిచారంతో నిండిఉన్న నకిలీలను కలుపు మొక్కల్లాగా ఏరివేయావలిసిన బాధ్యత నిజవిశ్వాసులదేమరి. ఎందుకంటే అదికూడా పరిచర్యలో భాగమే! మనం చేయవలసిన పరిచర్యే!!

# గాజువాక చర్చ్ ఆఫ్ క్రైస్ట్ క్విజ్ పోటీ

<u>ఏప్రిల్ 24, గాజువాక :</u> స్థానిక క్రీస్తుసంఘస్తులు క్విజ్‌పోటీ నిర్వహించారు. పదిరోజుల క్లాసుల అనంతరం వాటిలో నుంచే ప్రశ్నలతో క్విజ్‌లను నిర్వహించారు. చివరిరోజున విజేతలకు బహుమతులు అందించారు. విశ్వాసులకు ఈ విధంగానైనా వాక్యంలో ఆసక్తి పెంపొందింపజేయాలన్నదే ఈ క్విజ్ నిర్వహణలో ముఖ్యోద్దేశమన్నారు సంఘ ప్రీచర్ బ్రదర్ ఎల్.వి.రావు మరియు పెద్దలు.




బ్రదర్ ఎల్.వి.రావు


# ఓఫీర్ దుర్బోధలను బట్టబయలు చేస్తాం : బ్రదర్ వైకెయార్

**(మొదటిపేజీ తరువాయి)** వీలునుబట్టి తదుపరి పేపర్లలో వారిని గురించి వారి వారి ఫోటోలతోసహా వివరించమన్న అనేకుల కోరికను తప్పక తీరుస్తాం. అందెట్టి పక్షపాతము 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడుతున్న మా వివరణలకు ఉండదు.

పరిశుద్ధగ్రంథంలో ఆవిష్కారమయ్యే దైవోద్దేశాలకు అనుగుణంగా చెప్పే మాటలైనా.. చేసే సేవలైనా 'క్రైస్తవనాడు'లో ప్రచురణకు నోచుకుంటాయి. అందు ఒక్కోసారి మాచే విమర్శింపబడిన దుర్బోధకులూ ఉండొచ్చని గమనించండి. అందుక్కారణం.. మేము విమర్శించామని చెప్పి, వారు చెప్పిన మంచి విషయాలను ప్రచురించుట మానలేము. ఆ విధంగా ప్రచురించుటవల్ల మేము ఎవరియెడల పక్షపాతం చూపమన్న సాక్ష్యం పాఠకులయొద్ద మాకుంది. దాన్ని నిలబెట్టుకొనేందుకే అహర్నిశలు వాక్యానుసారంగా మా పోరాటముంటుందని మరోసారి ఈ విధానా తెలిపే భాగ్యాన్నిచ్చిన దేవునికి స్తోత్రము.

రంజీత్ ఓఫీర్ రాసిన పుస్తకాల్లోనున్న లేఖన వ్యతిరేకాల్ని ఎత్తి చూపుతాం. లేఖనమెరుగక ఆయనెలా పొరబడిందీ చెబుతాం. ఇక హైందవ స్లోకాల్ని.. వాటిని గురించి ఆయన చెప్పే వివరణలు ఎంత తప్పో, అవెలా లేఖనాలకు వ్యతిరేకమో తెలియజేస్తాం. ఓఫీర్ రాసిన పుస్తకాలు దేవుడు చెబితేనే రాసినయెడల.. పరిశుద్ధ గ్రంథంలో ఉన్నవాటికి అవెలా వ్యతిరేకంగా ఉన్నాయన్నది ఆలోచించాలని కోరుతున్నాం. ఆయన రాసిన ప్రతి పుస్తకంపై మా వివరణ అక్కర్లేదన్నది మా భావన. ఎందుకంటే.. పరిశుద్ధాత్మ ద్వారా రాయబడిన ఒకదాంట్లోనే తప్పులుంటే, ఇక మిగతా వాటిలో ఎన్నుంటాయోనన్నది తెలిపే అవసరంలేదుకదా బ్రదర్ అని అనేకులు మాతో అంటున్నారు. ఏ ఒక్క పుస్తకాన్ని.. అందున్న రాతల్ని బట్టి తప్పుబట్టినా చాలు బ్రదర్, మీ సమయాన్ని వాటిపై మరీ ఎక్కువ వెచ్చించాల్సిన అవసరం లేదనీ అంటున్నారు. ఒకవేళ అవసరమైతే ఓఫీర్ రాసిన అన్నింటిపైనా వాక్యానుసార విమర్శ చేసేందుకు, అవెంత లేఖనవ్యతిరేకాలో తెలిపేందుకు మేమెల్లప్పుడూ సిద్ధం.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





# ఆధ్యాత్మికం మేలు చేస్తుంది

ఆధ్యాత్మికాన్ని వెక్కిరించే తరం నేడు అన్ని చోట్లా కనబడుతోంది. టెక్నాలజీలో వెలిగిపోతున్నామనుకునే కొందరు ఆధ్యాత్మికాన్ని చిన్నచూపు చూస్తూ.. చులకనగాను మాట్లాడుతున్నారు. ఆధ్యాత్మికం ముసుగులో అన్ని మతాల్లోను అరాచకాలు జరుగుటే అందుక్కారణంగా భావించొచ్చు. ఏదేమైనా ఆధ్యాత్మికమన్నది లోకానికి మేలే చేస్తుంది గాని కీడు మాత్రం చేయదు. అదెప్పుడంటే – ఆధ్యాత్మికంగానే బ్రతుకుతూ దేవుని గురించి తెలిపేవారి జీవన విధానంలో దైవత్వం అగుపడినప్పుడు. అలా కనబడాలంటే – **ఆ యా బోధకులు దురాశాపరులై ఉండరాదు. తమ సామ్రాజ్య విస్తరణల కోసం భక్తుల సొమ్మును ఖర్చు చేయ మనసొప్పనివారై ఉండాలి. పక్షపాతం ఏకోశానా కనబర్చనివారై ఉండాలి. ప్రజా శ్రేయస్సుకై నాయకులకే సలహాలిస్తూ వారిని సక్రమ మార్గాన నడపాలి.** అలా వారిని నడపాలంటే వీరి జీవితాల్లో అక్రమాలకు తావివ్వనివారై ఉండాలి. విలాసాలు అంటే ఏంటో ఎరుగని వారిగా బ్రతుకు సాగించాలి. ఎవర్ని పడితే వారిని అడుక్కొనే వారిగాను ఉండరాదు. ఇలా ఎన్నో విధాలుగా వారు మంచి సాక్ష్యంగలవారిగా జీవించాలి. అలాంటివారి జీవితాలే తమ బ్రతుకులో ఇతరులకు దైవత్వాన్ని కనబర్చగలవు. ఇవన్నీ మీకు తెలిసినవే కావచ్చు, తెలియనివీ కావచ్చు! **ఆధ్యాత్మికాన్ని బోధించే వ్యక్తికే ఇట్టి అనేకమైన అర్హతలు ఉండాలంటే మరి మనం పూజించే దేవుడెట్టివాడై ఉండాలో** నన్నది ఆలోచిస్తారనే అనేకుల చర్చల్లోగల సారాన్ని మీకిలా తెలిపా!

– ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

## దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



నా నోరు యెహోవాను స్తోత్రము చేయును; శరీరులందరు ఆయన పరిశుద్ధ నామమును నిత్యము సన్నుతించుదురు గాక ★

# దేవుని అద్భుత నిర్మాణం... మన శరీరమే!

### అందువల్లే అది ఆయనకు ఆలయమైంది

దేవుడు మనకు తెలియని ఎన్నో ఆశ్చర్యకర సంగతులు భూమ్యాకాశాలను గురించి బైబిల్లో వ్రాయించారు. అలాగే దేవుడు చేసిన మన శరీరమే ఓ అద్భుతమైన నిర్మాణం. మనుష్యులు ఎన్నో పరిశోధనలు చేస్తూంటారు. వాటిలో విజయాలు, అపజయాలు ఉంటాయి. దేవుడు చేసిన క్రియలు మనుష్యులు చేయలేరు. మనం మన శరీరంలో ఏ భాగం కూడా తయారు చేయలేకపోతున్నాం.. కాని, ఆయన చేతి పనుల మీద మనకి అధికారమిచ్చారని బైబిల్ చెప్పుటను బట్టి భవిష్యత్తులో కొన్నిటిని తయారుచేసుకోగలమని భావిస్తున్నాం. ఇప్పుడు కొన్నివిషయాల్లో మాత్రం మరో శరీరంలో ఉన్నవాటిని ఉపయోగించుకొంటున్నారు. అలాగే కృత్రిమంగా ఎన్నో చేస్తున్నారేగాని శరీరంలో ఏ అవయవాలు సంపూర్ణంగా తయారుచేసే మేధస్సు మనకు ఇప్పటికి లేదన్నది జగమెరిగిన సత్యం. మన శరీరంలో రక్తం దగ్గరనుంచి వెంట్రుకను కూడా తయారుచేయలేకపోతున్నాం. ఎందుకంటే అవి దేవాదిదేవుడు మాత్రమే చేయగలరు కాబట్టి. దేవుడు భూమి పుట్టిన దగ్గరనుండి ఇప్పటివరకు కొన్ని కోట్లమందిని తయారు చేసారు. మన తరంలోనే 700 కోట్ల పైగానే జనాభా ఉన్నారని అంచనా. వారిలో వందశాతం ఒకరిని పోలి మరొకరుండరు. రూపంలో కొన్ని పోలికలు కలిసినా కలవనివి అనేకం. కాబట్టే పోలీసులు నేరస్థున్ని పట్టుకోవడానికి వాటిని ఉపయోగించుకుంటారు. వ్రేలిముద్రల్లో తేడాలను గురించి అందరికీ తెలుసు. దేవుడు చేసిన శరీరంలోగల అవయవాల విలువను మనము లెక్కకట్టలేం. అందుక్కారణం అవి యే ఫ్యాక్టరీలోను తయారయ్యేవిగావు. అందువల్లే వాటిని మనం బ్లడ్ బ్యాంక్, కిడ్నీ బ్యాంక్, ఐ బ్యాంక్ ఇలా అనేక రకాలుగా భద్రపరుస్తున్నారు. దీన్ని బట్టి దేవుని మేధస్సు, జ్ఞానం అద్వితీయమని గుర్తించాలి. అందుకు సాక్ష్యంగా దేవుని దృష్టిలో ఓ చిన్న సంగతిని చెబుతున్నా.. వరుసగా ఓ వెయ్యి మందికి పేర్లు వరుసగా పెట్టమంటే ఓ పేరు రెండవసారి రాకుండా పెట్టుట అసాధ్యం. కావాలంటే ప్రయత్నించి చూడండి. అదే దేవుడైతే? ఆలోచించండి! బైబిల్లో ఈ వాక్యం చదవండి...

**మీ కన్నులు పైకెత్తి చూడుడి వీటిని ఎవడు సృజించెను? వీటి లెక్కచొప్పున వీటి సమూహములను బయలుదేరజేసి వీటికన్నిటికి పేరులు పెట్టి పిలుచువాడే గదా. తన అధికశక్తిచేతను తనకు కలిగియున్న బలాతిశయముచేతను ఆయన యొక్కటియైనను విడిచిపెట్టడు.** ★

తొలి మానవుడైన ఆదాము ఆ విధంగానే భూజంతువులకన్నిటికి పేర్లు పెట్టినట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది. దేవుని సహవాసం పాపం చేసి వీడుటవల్ల అట్టి భాగ్యం మనుషులకు లేకుండా పోయిందని మనం నమ్ముతున్నాం. అనంత జ్ఞానియైన దేవుడు ప్రతీ మనిషిని చేసిన విధానం ఎంతో అద్భుతం, కాదనగలవారెవరు? కాబట్టే మనిషి చనిపోయిన తరువాత ఆ మనిషి తాలూక అవయవాలు దానం చేయమని ప్రకటనలు ఇస్తున్నారు. కారణం శరీరంలో ప్రతి అవయవం అంత విలువైనది. దేవుడు చేసారు కాబట్టే ఆ విలువ. మనుష్యులు చేసిన ప్రతి వస్తువుకు ఈ రోజున్న రేటు రేపుండదు. సెల్‌ఫోన్నే తీసుకుంటే, కొన్ని సంవత్సరాల క్రితం ధనికులు మాత్రమే ఉపయోగించే విలాసవంతమైన పరికరం. ఇప్పుడు ప్రతి ఒక్కరిదగ్గర చూస్తున్నాం. ప్రతి చిన్న విషయానికి సెల్‌ఫోనే. అంటే జ్ఞానాభివృద్ధి అయ్యేకొలది పరికరాల విలువ పడిపోతుంది. కాని దేవుని జ్ఞానం అలాంటిది కాదు. ఎల్లప్పుడూ విలువైనదే. అలాగే మనం కూడా దేవునిలో విలువగలవారిగా గుర్తించబడుతున్నాం. తద్వారా మన మహిమ రెట్టింపవుతుంది.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

1-15 మే 2017

# మన ప్రభువైన యేసుక్రీస్తు వారి యొక్క పునఃరుత్థానం దాని ప్రాముఖ్యత

క్రైస్తత్వమంతా ఈ గొప్ప సంఘటనను పండగలా జరుపుకుంటున్నారు. విచారించదగిన విషయమేమంటే – ఎక్కువమంది దాని వ్యక్తిగత జీవితాల్లో పున:రుత్థాన శక్తిని అనుభవించలేని దీన స్థితిలో ఉన్నారు. పునరుత్థానాన్ని గురించి వినుటయేగాని, మాట్లాడుటయేగాని, ధ్యానించుటయేకాదుగాని ఆచరణాత్మకంగా పున:రుత్థాన శక్తిని అనుభవించడమే చాలా ప్రాముఖ్యం. యూదినిగా అపొ.పౌలుకు అనేకమైన అర్హతలున్న సంగతి మనకు విదితమే. అయితే, తాను యేసుక్రీస్తుతో ముఖాముఖిగా యెదుర్కొన్న అనుభవాన్ని కలిగియున్నాడు. తన జీవితంలో తాను సంపూర్ణ రూపాంతరాన్ని అనుభవించాడు. అయినప్పటికీ తాను ఆయన పునరుత్థానమును ఎరుగునట్లు ఆయన మరణ విషయంలో సమాన అనుభవం కావాలని ఆకాంక్షతో ఉన్నట్లు ఈ వచనాలు తెలుపుతున్నాయి.

**ఏ విధము చేతనైనను మృతులలోనుండి నాకు పునరుత్థానము కలుగవలెనని, ఆయన మరణవిషయములో సమానానుభవముగలవాడనై, ఆయనను ఆయన పునరుత్థానబలమును ఎరుగునిమిత్తమును, ఆయన శ్రమలలో పాలివాడనగుట యెట్టిదో యెరుగు నిమిత్తమును, సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను**

– ఫిలిప్పీ. 3:10,11.

పరిశుద్ధగ్రంథంలో 500 కంటే ఎక్కువసార్లు 'ఎరుగుట, తెలిసికొనుట, జ్ఞానము' అన్న మాటలు చూడగలం. దాన్నిబట్టి ఆ మాటల ప్రత్యేకత తెలుస్తుంది. యూదుల సభయెదుట మృతుల పున:రుత్థానము గురించి మరియు నిరీక్షణ గురించి తాను విమర్శచేయబడుచున్నాడు. ఒకసారి పౌలు ఆశ్చర్యకరమైన ప్రకటన చేసాడు వారిలో ఒక భాగము సద్దూకయ్యులును మరియొక భాగము పరిసయ్యులునై యున్నట్టు పౌలు గ్రహించి – సహోదరులారా, నేను పరిసయ్యుడను పరిసయ్యుల సంతతివాడను; (మనకున్న) నిరీక్షణనుగూర్చియు, మృతుల పునరుత్థానమును గూర్చియు నేను విమర్శింపబడుచున్నానని సభలో బిగ్గరగా చెప్పెను అపొ.కా. 23:6. రెండవసారి కూడా తాను విమర్శచేయబడుటకు అగ్రిప్పరాజు సమాజానికి తేబడెను. అక్కడ పౌలు పున:రుత్థానం గురించి అగ్రిప్పరాజుతో సవాలు చేస్తున్నాడు. 'ఎందుకంటే తన వ్యక్తిగత జీవితంలో పున:రుత్థాన శక్తిని సంవత్సరానికి ఒకసారి కాదుగాని, ఒకేసారి తన జీవితంలో తాను అనుభవించాడు. ఒకేసారే అనుభవించిన ఆ పున:రుత్థాన శక్తిని గురించిన సాక్ష్యాన్ని కడవరకు కొనసాగించాడు. ఆనాడున్న సమాజానికి తనలో చూపాడు'. మరణానికి ముందు, మరణం తరువాత యేసుప్రభువు స్వయంగా తానే ఈ పున:రుత్థానాన్ని ప్రకటించాడు.

**అందుకు యేసు – నేనే పునరుత్థానమును జీవమునై యున్నాను; నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును; బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడు ఎన్నటికిని చనిపోడు**

– యోహాను 11:25,26.

యేసుక్రీస్తు పున:రుత్థాన సందేశం ఒక పాపిని పరిశుద్ధునిగా తీర్చిదిద్దుతుంది. ఇది విశిష్టమైన ప్రథమమైన అనుభవమది. పరిశుద్ధగ్రంథంలో దేవునియెదుట ఒకవ్యక్తి నీతిమంతునిగా తీర్చబడగలడా అన్న ప్రశ్న లక్షలాది ప్రజల హృదయాల్లోనున్నది. దానికి సమాధానమే యేసుక్రీస్తు యొక్క జనన, మరణ పున:రుత్థానములే! అందువల్లే పౌలు.. ఏలయనగా శత్రువులమై యుండగా; ఆయన కుమారుని మరణముద్వారా మనము దేవునితో సమాధానపరచబడిన పక్షమున, సమాధానపరచబడిన వారమై, ఆయన జీవించుటచేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము – రోమా 5:10 ఈ వచనం ద్వారా అద్భుత సత్యాన్ని తెలిపాడు.


బిషప్.ఎం.ఎ.పాల్

**యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును** – రోమా 10:9,10 వచనాల్లో విశేషమైన సందేశం – దేవుడు ఆయనను మృతులలోనుంచి లేపాడని నోటితో ఒప్పుకొని, హృదయములో విశ్వసించుటనుగురించి చదువగలం. అలా విశ్వసిస్తేనే రక్షించబడగలం. సంవత్సరానికి ఒకసారి వినుట, ధ్యానించుట ద్వారా గాని రక్షణ కలుగదు. ఇదే పున:రుత్థాన శక్తిని అనుభవించడము.

**క్రీస్తు లేపబడని యెడల మీ విశ్వాసము వ్యర్థమే, మీరింకను మీ పాపములోనే యున్నారు** – 1కొరింథీ. 15:17 అని పౌలు ఖండితముగా ప్రకటించారు. యేసు పున:రుత్థానము యొక్క నైతిక విలువలను బయల్పరుస్తుంది. అనగా దేవునియొక్క ఆపాదింపబడిన నీతిని ప్రత్యక్షపరుస్తుంది. **అనేకమంది క్రైస్తవులు నీటి బాప్తిస్మం, పరిశుద్ధ బాప్తిస్మం పొందుకున్నామన్న వారిగా ఉన్నారు. కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో (పాలుపొందుటకై) ఆయనతోకూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణముయొక్క సాదృశ్యమందు ఆయనతో సంయుక్తులమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో సంయుక్తులమై యుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడా సిలువవేయబడెనని యెరుగుదుము** – రోమా 6:4-6 అపొ.పౌలు ఈ విషయాన్ని తెలుపుతున్నారు. ఇక్కడ బాప్తిస్మం యొక్క ప్రాముఖ్యత ఎట్టిదో గ్రహించగలం.

బాప్తిస్మం యొక్క భావసూచిక ఏమనగా – క్రీస్తు యొక్క మరణంలోను, పున:రుత్థానంలోను ఐక్యమైపోవుటయే! ప్రభువైన యేసక్రీస్తు వారియొక్క పున:రుత్థానం ఒక మర్మం. ఈ మర్మము మానవ జ్ఞానమునకు గాని, గ్రహింపుకు అతీతమైనది. **కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు. క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాపమరణముల నియమము నుండి నన్ను విడిపించెను** – రోమా 8:1,2 అపొ.పౌలు పాపంమీద, మరణం మీద గొప్ప విజయాన్ని ఉచ్ఛరిస్తున్నాడు. పున:రుత్థాన శక్తి ద్వారానే తప్ప భూమిమీదనున్న మరి ఏ శక్తీ పాపముమీద, మరణంమీద జయమును ఇవ్వలేదు.

**మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానమును కలిగెను** – 1కొరింథీ. 15:21.

పున:రుత్థాన మర్మము నిద్రించుట కాదుగాని మార్పుచెందుటయై యున్నది.

**యేసు మృతిపొంది తిరిగి లేచెనని మనము నమ్మినయెడల అదే ప్రకారము యేసునందు నిద్రించినవారిని దేవుడాయనతోకూడ వెంటబెట్టుకొని వచ్చును. మేము ప్రభువు మాటనుబట్టి మీతో చెప్పునదేమనగా, ప్రభువు ఆగమన పర్యంతము సజీవులమై నిలిచియుండు మనము నిద్రించినవారికంటె ముందుగా (ఆయన సన్నిధి) చేరము. ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు.ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతోకూడ ఉందుము** – 1థెస్సలో. 4:14-17.

ప్రకటన గ్రంథం రెండు పున:రుత్థానములను బయల్పరుస్తున్నది.

**అంతట సింహాసనములను చూచితిని; వాటిమీద ఆసీనులై యుండువారికి విమర్శచేయుటకు అధికారము ఇయ్యబడెను. మరియు క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారముచేయక, తమ నొసళ్లయందు గాని చేతులయందు గాని దాని ముద్రవేయించుకొనని వారిని, యేసు విషయమై (తామిచ్చిన) సాక్ష్యము నిమిత్తమును శిరచ్ఛేదనము చేయబడినవారి ఆత్మలను చూచితిని. వారు బ్రదికినవారై, వెయ్యి సంవత్సరములు క్రీస్తుతోకూడ రాజ్యము చేసిరి** – ప్రకటన 20:4.

మొదట పున:రుత్థానములో పాలుపంపులు పొందినవారు ధన్యులు. అదియే మొదటి పున:రుత్థానం. వేయి సంవత్సరాల తరువాత రెండవ పున:రుత్థానం కలదు. అది మృతుల పున:రుత్థానము.

**..సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు; కొందరు నిత్యజీవము అనుభవించుటకును, కొందరు నిందపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు. బుద్ధిమంతులైతే ఆకాశమండలములోని జ్యోతులను పోలినవారై ప్రకాశించెదరు. నీతిమార్గము ననుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రమువలె నిరంతరమును ప్రకాశించెదరు**

– దానియేలు 12:2,3.

శతాబ్దాలనుండి మానవుడు పాపము వలన, నైతిక పతనం వలన పడిపోవుటనుబట్టి మానవాళిమీద పాపము ఏలుబడి చేయుచున్నది. అందునుబట్టి లక్షలాదిమంది ప్రజల హృదయాలతో జనిస్తున్న ప్రశ్న – మనిషి మరణిస్తే తిరిగి బతకగలడా? అన్నది. ఈ జన్మకు జవాబే – ప్రభువైన యేసుక్రీస్తు వారియొక్క పున:రుత్థానం. కాబట్టి ఆచరణీయమైన పున:రుత్థాన విలువలు, వ్యక్తిగత సంబంధబాంధవ్యాలు, ఇటు మానవునికి దేవునికి, అటు మానవునికి మానవునికి సరిచేయబడతాయి. కాబట్టి క్రైస్తత్వానికి ఉన్నటువంటి అతిశయము. మహిమ మరియు నిరీక్షణకు పునాది మరేదోకాదుగాని క్రీస్తు పున:రుత్థానమే! పున:రుత్థాన శక్తి ప్రపంచములో మరే ఇతర శక్తులకన్నా గొప్పది. మరియు మనుష్యులను ప్రభావితం చేసే శక్తిగలది. అందువల్ల పున:రుత్థానం మన సమాధి తరువాతి జీవితానికి మనకు గొప్ప అభయాన్నిస్తుందన్నది క్రైస్తవులందరు ఎరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రూపాంతర ఉజ్జీవ పండుగలు


తర్జుమా చేస్తున్న బ్రదర్ గోపిపాల్


వాక్యమందిస్తున్న బిషప్ ఎం.ఎ.పాల్

బిషప్ ఎం.ఎ.పాల్ ఆధ్వర్యంలో క్రైస్ట్‌చర్చ్ నందు పాస్టర్ల ఫెలోషిప్ జరిగింది. విశాఖలో జరిగిన సభల్లో భాగంగా ఓ రోజున ఈ ఫెలోషిప్ నిర్వహించారు. స్థానిక కాపర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బిషప్ ఎం.ఎ.పాల్ వాక్యమందించారు. ఆ తర్వాత సభల్లో ప్రసంగించేందుకు వచ్చిన రెవ.జితూ లిమా దేవుని వాక్యాన్ని అందించారు. సాయంత్రం వేళ సభల్లో రెవ.జితూ లీమా తదితర సేవకులు వాక్యమందించారు.


వాక్యమందిస్తున్న రెవ.జితూ లిమా





## పరిశుద్ధాత్మ అంటే పావురమా?!

పరిశుద్ధాత్మున్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం - బ్రదర్ వైకెయార్ .



## యేసు కు సాదృశ్యం ఇదా?!


సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది బైబిల్లో పట్టున్నవారి మాట. అలా చూపుతూ బోధించు వారికి అది తెలిసేదెన్నడో?

# నవీకరించబడుతున్న విశాఖ బాప్టిస్టుల తల్లి సంఘం ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్

**విశాఖపట్నం :** విశాఖ బాప్టిస్టులకు తల్లి సంఘంగా పేరొందిన సంఘం - విశాఖ రుద్రవీధిలోనున్న 'ఆంధ్రా బాప్టిస్ట్ సంఘం'. ప్రస్తుత కమిటీ నూతనోత్సాహంతో సంఘాన్ని నవీకరించేందుకు పూనుకొంది. మరో నాలుగు దశాబ్దాలైనా ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండేట్లు, ఎటువంటి మార్పులు చేసేందుకు కూడా అవకాశమివ్వని విధాన రూపుదాలుస్తుంది మా సంఘమని విశ్వాసులు ఘనంగా చెప్పుకొంటున్నారు.


## సంఘ నవీకరణలో నిర్మాణ కమిటీ కన్వీనర్ జి.శామ్‌సుందర్ నిబద్ధతకు కొలబద్దే లేదు!

సంఘ నవీకరణలో జి.శామ్ సుందర్ పడుతున్న ప్రయాస, కష్టానికి సాక్ష్యంగా సంఘస్తులు ఆయన్ని గురించి ఇలా అంటుంటారు - 'మా శామ్ సుందర్ నిబద్ధతకు కొలబద్దేలేదు'. అవును, నిర్మాణం జరుగుతున్న సంఘాన్ని దర్శించే వారెవరికైనా సంఘస్తులు జి.శామ్ సుందర్ గురించి చెప్పినమాట అక్షర సత్యాలని తెలుస్తాయి. ఆయన సంఘం దగ్గర గడిపే సమయమే ఎక్కువ. ఏ క్షణం తీరికుండదు. ఎవరినీ విడువక అందర్నీ పలుకరిస్తూ ఉత్తేజపరుస్తూ సంఘనిర్మాణాన్ని చకచకా పరుగులెత్తిస్తున్నారన్నది అతిశ యోక్తికాదు.


నిర్మాణ పర్యవేక్షణలో బిల్డింగ్ కమిటీ కన్వీనర్ జి.శామ్‌సుందర్

సంఘపెద్దలు ఆర్.ఈశ్వర రావు (వైస్ ఛైర్మన్), ఎస్.విజయబాబు (సెక్రటరీ), పి.ఎస్.ఎబినెజర్ (ట్రెజరర్)లు సంఘం దగ్గరే ఉంటూ నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ తగు సలహాలు, సంప్రదింపులు చేస్తూనే ఉన్నారు. ఎవరికే అవసరమున్నా, ఏ సమయాన ఏది కావాల్సివచ్చినా అందించేందుకు, నిర్మాణం మున్ముందుకు సాగేందుకు పెద్దల ప్రయాసకు వెలకట్టలేమన్న సాక్ష్యం పొందారు.


నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న పి.ఎస్.ఎబినెజర్


అంతరచిత్రంలో ఎస్.విజయబాబు (సెక్రటరీ)

మొన్నీమధ్యే సంఘానికి 107వ, పుట్టినరోజు జరుపుకున్న సంఘస్తులు ఓ ప్రక్క సంఘపరంగా 'మట్టలాదివారం', 'గుడ్‌ఫ్రైడే', 'ఈస్టర్'లను జరుపుటేగాక, బీదలకు పెన్షన్లను, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను సహితం అందజేస్తున్నారు. ఏ కార్యక్రమాన్నీ ఆపక ముందుకు సాగుతూ సంఘాన్ని నవీకరించేందుకు నడుంబిగించారు. అందుకు సంబంధించిన చిత్రాలే ఇవి...






మట్టలాదివారం, గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ ఆరాధనలో సంఘస్తులు

నవీకరించబడుతోన్న 'ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్' ను గురించి చాలా సంగతులను పాఠకులకు సమయాభావం వల్ల అందించలేకపోతున్నాం - ఎడిటర్

అతి పురాతన సంఘంగా ప్రసిద్ధిచెందిన 'ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్' నవీకరించబడుతున్న సందర్భాన సంఘ పెద్దలకు, విశ్వాసులకు అభినందనలు తెలుపుతున్నాం - ఉత్తరాంధ్ర జిల్లాల పాస్టర్లు, నాయకులు, విశ్వాసులు.

## 87 ఏండ్ల యువకుడు బిషప్ కె.సుందర్‌సింగ్ !


ఇన్‌సెట్‌లో బిషప్ కె.సుందర్ సింగ్

నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న బిషప్ కె.సుందర్ సింగ్

ఆంధ్రా బాప్టిస్ట్ సంఘానికి గత రెండు దశాబ్దాలుగా ఛైర్మన్‌గా సేవలందిస్తున్న రెవ.డా.కె.సుందర్‌సింగ్‌ను ఈమధ్యే హైద్రాబాద్‌లోనున్న ప్రముఖ క్రైస్తవ కళాశాల 'ఎసిటిసి' వారు బిషప్ బిరుదుతో సత్కరించారు. 87 ఏండ్ల వయసులోను యువ కునిగా మారి అలుపెరుగని కార్యక్రమాలతో సంఘపెద్దల్ని, విశ్వాసుల్ని, ఆఖరుకి యూత్‌ని కూడా ఉత్తేజపరుస్తూ ఉరకలెత్తిస్తున్నారు మా బిషప్ కె.సుందర్‌సింగ్ గారు అంటారు సంఘపెద్దలు మరియు సంఘస్తులు. ఆయన్ని సంఘపెద్దలు, విశ్వాసులూ ఎంతో గౌరవిస్తుంటారు.. వారిని మాదిరిగా తీసుకుని కార్యక్రమాలను దిగ్విజయం చేస్తుంటారు. ఆయన ఆరోగ్యవంతంగా సంఘానికి మరిన్ని సేవలందించాలని నిత్యం వారికొరకు ప్రార్థిస్తామంటారు సంఘస్తులు. ఇక యూత్ అయితే వారి సేవలు మమ్మల్ని పురిగొల్పుతుంటాయని చెబుతారు.

## ఓ పక్క నిర్మాణ పనులు.. మరోప్రక్క 5 రోజుల పాటు 'వెకేషన్ బైబిల్ స్కూల్ - 2017' ను జరిపిన వైనం ఆశ్చర్యం!

సంఘంలోనున్న పిల్లలు, ఇతర చర్చిలనుంచి వచ్చిన పిల్లలు, సంఘ పరిసర ప్రాంతాల్లోనున్న క్రైస్తవేతర పిల్లలను ఒకేచోట చేర్చి వారికి ఆటపాటలతో వాక్యాన్ని నేర్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు 5 రోజులపాటు జరిగిన 'వెకేషన్ బైబిల్ స్కూల్ -2017' లో పాల్గొన్న వారికి ప్రతిగంటకు బిస్కెట్లు, చాకెట్లు, పానీయాలు అందిస్తూనే ఉన్నారు సంఘ యువత. మధ్యాహ్నం భోజన సదుపాయాలు చేసారు. పిల్లలను ఏలోటూ లేకుండా సంతోషంగా ఉండేట్లు చూసుకున్నారు. మంగళ వారం (2వ,తేదీ) నుంచి శనివారం (6వ, తేదీ) వరకు జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చేందుకు విశాఖ ఎన్ఎడి ప్రాంతానికి చెందిన బ్రదర్ యుగంధర్ & టీం ఆహ్వానించబడ్డారు. వారు కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపారు. చివర్లో గెలుపొందిన పిల్లలకు కేటగిరీల ప్రకారం బహుమతులంద జేసారు సంఘపెద్దలు.




సంఘ కాపరి రెవ.డా.కె.డేవిడ్ విక్టర్, సంఘ ఛైర్మన్ రెవ.డా.బిషప్ కె.సుందర్ సింగ్


సండేస్కూల్ సూపరింటిండెంట్ శ్రీమతి కె.ఉషా ఆనంద్



5రోజులపాటు 'వెకేషనల్ బైబిల్ స్కూల్ -2017' నిర్వహించి పిల్లలను ప్రభువులో బలపర్చిన బ్రదర్ యుగంధర్

మరో నాలుగు దశాబ్దాలపాటు దేవుని సేవలో వాడబడేట్లు, విశ్వాసులను దేవునిలో బలపర్చేట్లు ఘనంగా నిర్మాణంగావించుకుంటోంది మా 'ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్'. అందుకు నిరంతరం కృషిచేస్తున్న మా ఛైర్మన్, గౌరవనీయులు బిషప్ కె.సుందర్‌సింగ్ గార్కి, సంఘకాపరి రెవ.డా.కె.డేవిడ్ విక్టర్ గార్కి, సెక్రటరీ ఎస్.విజయబాబు గార్కి, ట్రెజరర్ ఎబినెజర్ గార్కి, నిర్మాణ కమిటీ కన్వీనర్ జి.శామ్‌సుందర్‌గార్కి ఈ సందర్భంగా మా కుటుంబం తరపున అభినందనలు తెలియజేస్తున్నాము ఈ నిర్మాణ సమయంలో వైస్ ఛైర్మన్‌గా సేవలందించే భాగ్యాన్నిచ్చిన దేవుని కృతజ్ఞతలు చెబుతున్నాం.

– ఆర్.ఈశ్వర్రావు దంపతులు



# క్రైస్తవ / బైబిలు వేద విద్యాసంస్థలు - గుర్తింపు ఆవశ్యకత



**Dr. Nireekshana K. Kancharla**
MA., MBA., M.A., M.Div., M.Th., D.Min., (Ph.D. In Phil. AU. AP)
Director : **Maranatha Theological Seminary**
Hyderabad

దేనికైనా, అనగా ఏ వస్తువుకైనా, ఏ వ్యవస్థకైనా, విద్యకైనా కొన్ని ఆరోగ్య కరమైన ప్రమాణాలు, మెరుగైన నియంత్రణలు ఉండటం ప్రయోజనం. మనకు తోచినట్లు వ్యవస్థను నడిపినా, విద్యాలయాలు నడిపినా, సంఘములు నడిపినా ఆ యా విభాగాలలో పాటించ వలసిన నాణ్యత కుంటుపడి నాసిరకపు ధోరణులు / వితండవాధములు ప్రబలి మనిషి అస్థిత్వాన్ని ప్రశ్నిస్తాయి. ఆ పరిస్థితులను ఈ రోజుల్లో దాదాపు అన్ని రంగాలలో మనందరం చూస్తున్నాము.

'విద్య' ప్రజలకు విజ్ఞానాన్ని, సంస్కారాన్ని, బాధ్యతలను తెలియచేసే అద్భుతమైన అతి పురాతన వ్యవస్థ. ప్రపంచ మేధావులనబడిన వారి మేధస్సు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలోనే సానపెట్టబడింది. విద్యనభ్యసించవలసిన పద్ధతులను వారు అనుసరించి ఎన్నో నూతన ఆవిష్కరణలకు కారణమయ్యారు. వాటి ఫలితాల్నే మనము ఈనాడు అనుభవిస్తున్నాము.

అయితే ఈనాడు కొన్ని విద్యాసంస్థలు, విద్యను వ్యాపారంచేసి, విద్యార్థుల జీవితాలలో ఉన్న సృజనను మంటగలిపి కృత్రిమ ఫలితాల ద్వారా లబ్దిపొందుతున్నారు. తద్వారా దేశ ప్రగతి, ఔన్నత్యము కుంటుపడి విలువను కోల్పోతున్నాము. అలాంటి విద్యనభ్యసించిన కొంతమంది, వారి వారి విభాగాలపై పట్టులేకుండా పరిస్థితులను విశ్లేషించే మానసిక స్థాయి, పరిపక్వత లేనందున ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు పలు ఇక్కట్లు పడుతూ నవ్వులపాలౌతున్నారు.

అందులో భాగమన్నట్లుగా బైబిలును బోధించే విద్యాసంస్థలు ఈనాడు ఎక్కడపడితే అక్కడ పుట్టుకొస్తూ, కనీస ప్రమాణాలు పాటించకుండా, మాకు, మా సంస్థకి ఒక బైబిలు స్కూలు ఉండాలన్నట్లుగా వారికి తోచిన పద్ధతిలో నడుపుతున్నారు. వారు కొంతమంది విద్యార్థులను ఆకర్షించి వారికి సరిగా వేద విద్యను నేర్పింపక, వారిలోని తప్పుడు భావాలను సరిచేయలేక, ఏదో ఒక బోధ చేసి సరిపెట్టుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యము పొందిన డిగ్రీల ధృవీకరణ పత్రాలను అందజేస్తున్నారు. తద్వారా విద్యార్థులు విలువైన కాలమును వృధా చేసుకుంటూ, తమకు లేని సామర్థ్యము ఉన్నట్లుగా భ్రమిస్తూ, త్యాగ సహితముగా సేవచేయువారికి ఇబ్బందులు సృష్టిస్తున్నారు. అర్హత లేనివారు డిగ్రీలను పొంది తప్పుడు బోధలు చేస్తూ వ్యవస్థకు తీవ్ర విఘాతం కలిగించడం శోచనీయం. బైబిలు వేద విద్యవిషయమైన నిరక్షరాస్యులు, అక్షరాస్యులమనే భ్రమలో ఉండి లేఖనములను తప్పుగా వ్యాఖ్యానించి ప్రజలను తప్పు దారిలో నడిపిస్తూ ఆధ్యాత్మిక అసాంఘిక శక్తులుగా మారడం ప్రమాదకరం. బైబిలు విద్యాలయాలను ఏర్పాటుచేసుకోవడం తప్పుకాదుగాని వాటిని సక్రమ నియంత్రణలో లేఖన పరిజ్ఞానము కలిగిన అర్హులైన ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నడిపించడం శ్రేయస్కరం. ఏ విధమైన వేదవిద్యను కొంత మంది సేవకులు పొందకపోయినా, దేవునిపై ఆధారపడి, పరిశుద్ధాత్మ ఆలోచనల చొప్పున సేవచేసి, చేస్తున్న యోగ్యులైన దైవసేవకులున్నారు. వారు దేవుడిచ్చిన స్వీయజ్ఞానంతో గొప్ప సేవ చేస్తున్నారు. వారు సేవలోకొచ్చిన రోజుల్లో వేదవిద్యా కేంద్రాలు అందుబాటులో లేనందున లేదా అందు చదివే వెసులుబాటు లేనందున, దేవుడే వారికి ఉపాధ్యాయుడుగా ఉండి, వారిని అద్భుతంగా వాడుకుంటున్నారు. వారిని మినహాయిస్తే చాలామంది ఈనాడు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అవరోధములుగా ఉన్నారు. ప్రజలను ప్రభువు వైపునకు కాకుండా వారి వైపునకు ఆకర్షిస్తున్నారు. ప్రభావ సువార్తను గాక, ప్రలోభ సువార్తను బోధిస్తున్నారు. నాణ్యమైన సువార్తను గాక నాసిరకపు సువార్తను ప్రకటించి ఘనులుగా సమాజంలో చెలామణౌతున్నారు.

పై అనాలోచనలకు తోడు, ఏ ప్రభావమో, ఏమోగాని క్రైస్తవ వేదవిద్య డిగ్రీలను అంగడిలో సరుకులా అమ్మటం, వాటిని కనీస అర్హతలేని వారు కూడా ఎగబడి కొనటం బహువిద్దూరంగా జరుగుచున్నది. క్రైస్తవ డిగ్రీల వ్యాపారం' రోజుకొక పేరుతో క్రైస్తవ వేదవిద్యా సంస్థల పేరిట ఉనికిలోకొచ్చి అసలైన క్రైస్తవ విద్య ప్రమాణస్థాయి ఉసురుతీస్తున్నాయి. ఎంతో విలువైన కాలం, లక్షల సొమ్ములు, సామర్థ్యం వెచ్చించి చదివి డిగ్రీలను పొందినవారికి విలువలేకుండా అడ్డదారిలో అర్హతలేని ఉన్నత డిగ్రీలను తగిలించుకోవడం ఆ డిగ్రీలకే అవమానం. కనీస విద్యార్హత, సరియైన సేవానుభవం లేకపోయినా ప్రపంచంలోని అత్యుత్తమ డిగ్రీలను అనగా M.A., M.Div., M.Th., D.Min., Ph.D. లను కొన్ని రోజులు, నెలలు వ్యవధిలో బహుకరించటం బహువిద్దూరం. ఉదాహరణకు 12 సంవత్సరాల ప్రాథమిక విద్యానంతరం B.A. / B.Th. బ్యాచిలర్ డిగ్రీలను 3 సంవత్సరములు చదివిన తరువాత M.A. పూర్తిచేయటానికి 2 సంవత్సరములు, M.Div. పూర్తిచేయటానికి 3 సంవత్సరములు, M.Th. పూర్తిచేయటానికి 2 సంవత్సరములు మరియు డాక్టరేట్ పూర్తిచేయటానికి 4 1/2 సంవత్సరముల నుండి 5 సంవత్సరములు పట్టును మరియు వారు ఆ యా డిగ్రీలను చదువునప్పుడు ఎన్నో పరీక్షలు, పరిశోధనపత్రములు సమర్పించవలసి ఉన్నది. అంతేగాకుండా కోర్సు చివర్లో ఏదేని నిర్దేశిత అంశంపై కొన్ని అరడజన్ల నెలలు పరిశోధన చేసి వందల పేజీల (పేజీలు 300-500) Thesis సమర్పించవలెను. అట్టి వాటితో నిమిత్తము లేకుండా ఆ యా డిగ్రీలను బహుకరించటం, స్వీకరించటం అనైతికం, అక్రమం. తమకు సంబంధించనివి, యోగ్యత లేని వాటిని సొంతం చేసుకోవటం తప్పుగదా! సక్రమంగా, చదివి పొందటం తప్పులేదుకాని డిగ్రీలను కొనటం అమ్మటం నేరం. అయినా అలాంటి అత్యుత్తమ డిగ్రీలను బహుకరించటానికి వారికున్న అర్హతేమిటి? స్వీకరించటానికి వీరికున్న నిబద్ధతేమిటి? ప్రభువును విశ్వసించకముందు అది చేశాను, ఇది చేశాను, దొంగతనం చేశాను, తప్పునొప్పుకున్నాను, దేవుడు క్షమించాడని సాక్ష్యాలు చెప్పేవారు, తమకు అర్హతలేని వాటిని, తమవి కానివాటిని అడ్డదారిలో పొందటం తప్పుకాదా!? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి!? చదువుకోవటం ధర్మం గాని, చదువును కొనటం అధర్మం. అట్టివారు ఆత్మ విమర్శ చేసుకొని, నిజాయితీతో కూడిన సేవలనందించటం హర్షనీయమౌతుంది.

ఇంకొక విషయమేమిటంటే.. గౌరవ డాక్టరేట్లు.. సేవలో అపారమైన అనుభవముగలిగి, అనగా పెద్దల హస్తనిక్షేపణము (ORDINATION) పొంది, ప్రభు సేవలోకి వచ్చి 20 లేక 25 సం॥లు సేవానుభవము కలిగి అన్నింటిలో అనగా, వ్యక్తిగత, కుటుంబ, బహిరంగ, ఉపదేశములలో మంచి సాక్ష్యములు పొందిన వారికి అదే స్థాయిలో గుర్తింపు పొందిన వేదవిద్యా సంస్థలు గౌరవ డాక్టరేట్లు (D.D. - DOCTOR OF DIVINITY) ని బహుకరించవచ్చును. అట్టివారిని సత్కరించుకోవటం మనకు గౌరవం. వీటిని మినహాయించి మరే యితర పద్ధతుల ద్వారా ఆర్థిక లబ్ధిని ఆశించి, పెద్దపెద్ద డిగ్రీలను గుర్తింపు లేని సంస్థలు అనర్హులకు ప్రకటించడం ఆధ్యాత్మిక అరాచకంతో సమానం.

భారత ప్రభుత్వము, క్రైస్తవ వేద విద్యామండలి ప్రతినిధులు సూచించిన వేదవిద్య ప్రమాణస్థాయి, గుర్తింపు ప్రాధాన్యతలను పరిశీలిద్దాం.

క్రైస్తవ వేద విద్యను నేర్చుకోవాలనే వారి సంఖ్య ఈమధ్యకాలంలో ఎక్కువైనందున కొన్ని నామమాత్ర విద్యాసంస్థలు విద్యార్థుల ఆసక్తిని సొమ్ముచేసుకుని, సరియైన ప్రమాణాలు పాటించకుండా తప్పుడు బోధకులను తయారు చేస్తున్నారు. ఇవి ఈనాడు ఎలా ఉన్నాయంటే 'FAST FOOD CENTERS' గా ఉన్నాయి. వేగంగా తయారు చేసే ఆహార పదార్థాలవలె వేగంగా నేర్చుకొనే తర్ఫీదు కేంద్రాలను సృష్టించి, బహు చులకనగా దేవుని సంగతులను బోధిస్తున్నారు. అట్టి కేంద్రాలకు సరియైన గ్రంథాలయాలు, విద్యా ప్రణాళిక, తరగతి గదులు, గుర్తింపుపొందిన వేదవిద్యా సంస్థలలో తర్ఫీదు పొందిన అర్హులైన ఉపాధ్యాయులను నియమించకుండా వారికి తోచినట్లుగా అనర్హుల ఆధ్వర్యంలో నడిపిస్తూ సమర్థులను అసమర్థులుగా చేయటం బహు విచారకరం.

**ACCREDITATION** (గుర్తింపు - ధృవీకరణ) భారతదేశంలో విద్యావిధాన గుర్తింపు కేంద్రంలోని ప్రత్యేక విద్యా నిఘా విభాగానికి చెందినది. దానిని UGC (యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్) మరియు AICTE (ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) ఈ విభాగాలు ప్రధానంగా కొన్ని ప్రమాణాలు ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు విశ్వవిద్యాలయాలలో అమలు జరిగేటట్లు చూస్తారు. వీటితోపాటు NAAC (నేషనల్ ఎసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) కూడా UGC ఆధ్వర్యంలో పనిచేస్తుంది. అదేవిధంగా NBA (నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్) AICTE తో కలిసి సాంకేతిక విద్యా ప్రమాణ స్థాయిలను నియంత్రించటం జరుగుతుంది.

ఒకప్పుడు మామూలు పాఠశాలల యాజమాన్యం కేంద్ర విద్యా ప్రమాణాలను పాటించటం తప్పనిసరియైనప్పటికిని యాజమాన్యాలు కొంత అలసత్వం చూపేవారు. కాని, ఇప్పుడు వాటిని తప్పక పాటించాలని చట్టం చేయటంమైనది. అంతేకాకుండా దూరవిద్యకు కూడా UGC వారు ODL (ఓపెన్ డిస్టెంన్స్ లెర్నింగ్) కు అనుమతినిచ్చారు.

క్రైస్తవ విద్యా సంస్థలను నియంత్రించటం UGC పరిధిలో లేనందున కొంత కష్టంగా మారింది. అయితే క్రైస్తవ వేద విద్యా ప్రమాణాలను కాపాడటంలో ఇండియాలో UGC ప్రమాణాలతో సరిసమానముగా రెండు ప్రధాన సంస్థలుగా గుర్తింపు పొందాయి. అవి 1. ATA (ఏషియా థియోలాజికల్ అసోషియేషన్) మరియు BTESSC (బోర్డ్ ఆఫ్ థియోలాజికల్ ఎడ్యుకేషన్ ఆఫ్ ది సెనేట్ ఆఫ్ సిరంపూర్ కాలేజి) భారతదేశంలోని ప్రముఖ క్రైస్తవ వేద విద్యాలయాలు ATA మరియు BTESSC నుండి గుర్తింపు పొంది నడుపబడుతున్నాయి. ATA సంస్థ WEA (వరల్డ్ ఇవాంజిలికల్ ఫెలోషిప్) వారితో భాగస్వామిగా ఉండి ప్రపంచవ్యాప్తంగా వేదవిద్యా ప్రమాణస్థాయిని సూచిస్తూ, తరచుగా పర్యవేక్షిస్తూ గుర్తింపునిస్తున్నాయి.

మరికొన్ని సంస్థలు కూడా వేద విద్యా ప్రమాణ స్థాయిని సూచిస్తున్నాయి. NATA (నేషనల్ అసోషియేషన్ ఫర్ థియోలాజికల్ అక్రిడిటేషన్), IIM (సెనేట్ ఆఫ్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిస్సియాలజి), PATA (పెంటికోస్టల్ అసోషియేషన్ ఫర్ థియోలాజికల్ అక్రిడిటేషన్), BATA (బాప్టిస్ట్ అసోషియేషన్ ఫర్ థియోలాజికల్ అక్రిడిటేషన్) మరియు IATA (ఇంటర్నేషనల్ అసోషియేషన్ ఫర్ థియోలాజికల్ అక్రిడిటేషన్) ఇలా పై సంస్థల వారు సేవలందిస్తున్నారు.

ప్రస్తుతము భారతదేశంలో రెండు క్రైస్తవ విశ్వవిద్యాలయాలు UGC తో గుర్తింపు పొందాయి. **MARTIN LUTHER'S CHRISTIAN UNIVERSITY**, షిల్లాంగ్ మరియు **SAMHIGGIN BOTTOM INSTITUTE OF AGRICULTURE, TECHNOLOGY AND SCIENCE**, అలహాబాదు. అదేవిధంగా SAIACS (సౌత్ ఏషియా ఇనిస్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్డ్ క్రిస్టియన్ స్టడీస్) కొన్ని డిగ్రీలను, అనగా M.A IN CHRISTIAN STUDIES & M.Th (M.Phil.) ను మైసూర్ యూనివర్సిటీ గుర్తింపుతో అందిస్తున్నారు. అదేవిధంగా ACTS, బెంగళూరు విద్యాసంస్థ వారు భారతదేశ ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఒకటైన *'ఆంధ్రా యూనివర్సిటీ' వైజాగ్, ఆంధ్రప్రదేశ్* ద్వారా గుర్తింపు పొంది Ph.D. డిగ్రీని రిలిజియన్ అండ్ ఫిలాసిఫి డిపార్ట్మెంట్ ద్వారా అందిస్తున్నారు.

అంతే కాకుండా ఇలాగా అక్రిడిటెడ్ డిగ్రీలైన B.Th. (బ్యాచిలర్ ఆఫ్ థియోలజి) మరియు M.Div. (మాస్టర్ ఆఫ్ డివినిటి) లను ప్రముఖ 'మద్రాస్ యూనివర్సిటి' గుర్తించి M.A IN CHRISTIAN STUDIES మరియు M.Phil. IN CHRISTIAN STUDIES కు అవకాశం కల్పించారు. ఈమధ్యే ATA గుర్తింపు MARTIN LUTHERS'S CHRISTIAN UNIVERSITY కి లభించిది.

అయితే అనేక క్రైస్తవ వేద విద్యా సంస్థలు, ఎవరితోనూ నిమిత్తం లేకుండా, ఏ విధమైన గుర్తింపు లేకుండా, యువతీయువకులను ఆకర్షించి, తమ విద్యా సంస్థలలో చేర్చుకొని, తమదగ్గర చదివిన విద్యార్థులు పై చదువులకు వేరే కాలేజీలకు వెళ్ళి ఉన్నత విద్య నభ్యసించడానికి అవకాశం లేని డిగ్రీలను బహుకరించి నడుపుతున్నారు. తద్వారా సరియైన గుర్తింపులేని పాఠశాలల డిగ్రీలు గుర్తింపు పొందిన కాలేజీలలో చెల్లుబాటు కావు. పై చదువులకు వెళ్ళే విద్యార్థులు నష్టపోతున్నారు. మరొక సంగతేమిటంటే ఒకటి, అర డిగ్రీలకు ATA సంస్థ అనుమతి పొంది, ఆ పేరును వాడి, అదే విద్యా సంస్థలో అనుమతి పొందని ATA డిగ్రీలను ప్రకటించి విద్యార్థులను ఆకర్షిస్తున్నారు. కనుక ATA లేదా BTESSC గుర్తింపు పొందిన కాలేజీలలో ఏ యే డిగ్రీలకు అనుమతి వచ్చిందో, అనుమతి పొందిన డిగ్రీల కాలపరిమితిని ATA మరియు BTESSC నుండి అనుమతి లభించిన ధృవీకరణ పత్రములను కూడా పరిశీలించి అడ్మిషన్ పొందటం విద్యార్థుల బాధ్యత. ఆ విషయాన్ని ఆ యా విద్యాసంస్థల వారు వివరంగా అభ్యర్థులకు పై సంగతులను తెలియజేయటం వారి ధర్మం.

ఉదాహరణకు, సరియైన గుర్తింపులేని పెద్దపెద్ద డిగ్రీలనిచ్చే కొన్ని క్రైస్తవ వేదవిద్యా సంస్థలు..

**UNIVERSITY OF JERUSALEM**
- జెరూషలేం యూనివర్సిటీ
**EZRA UNIVERSITY** - ఎజ్రా యూనివర్సిటీ
**FAITH THEOLOGICL SEMINARY**
- ఫెయిత్ థియోలాజికల్ సెమినరీ

పైన ప్రస్తావించినవి మచ్చుకు కొన్ని మాత్రమే. అలాంటివి కోకొల్లలుగా మన దేశంలో ఉన్నాయి, ఇంకా పుడుతూనే ఉన్నాయి. ఇలాంటి ఆధ్యాత్మిక వ్యాపారులవలన సువార్త నాణ్యతను కోల్పోయి కొన్ని తరాలు నష్టపోయే పరిస్థితులు కల్పిస్తున్నారు. కనుక ఆసక్తిగల విద్యార్థులు జాగ్రత్తగా పై విషయాలు అడ్మిషన్ సమయంలో పరిశీలించి, గుర్తింపు పొందిన డిగ్రీలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను, డిగ్రీల ధృవీకరణ సంవత్సరాలను క్షుణ్ణంగా పరిశీలించి మీ విలువైన తర్ఫీదు కాలానికి న్యాయం చేసుకోండి. లేదా అనుభవజ్ఞుల సలహా తీసుకోండి.

దేవుని సేవ చేయటానికి ఇన్ని సంగతులు పరిశీలించటం అవసరమా? అనే ఆలోచన మీలో కొంతమందికి కలగొచ్చు. ఏ శిక్షణ లేకుండా నేను సంఘాలు స్థాపించలేదా? పరిశుద్ధాత్ముడుంటే సరిపోతుంది కదా? ఇవి మంచి ఆలోచనలే కాని, మీ సేవారంభకాలంలో వేదవిద్యా కేంద్రాలు ఎక్కువగా లేనందున, ఉన్నా అవగాహన లేనందున ప్రభువు అట్టివారిని బలంగా వాడుకున్నాడు. ఈ కాలంలో అవకాశమున్నందున పరిశీలించి విద్యనభ్యసించటం ధర్మమని తెలియజేస్తున్నాము. గనుక సహృదయంతో పాఠకులెల్లరు పై సంగతులను పరిశీలించి తగు సవరణలు, నిర్ణయములు చేయవలసినదిగా కోరుచున్నాము.

*<u>గమనిక</u> :* ఒకవేళ ఏదేని క్రైస్తవ సంస్థలవారు వారి పరిధిలో వారి సంస్థ దర్శనమునకు అనుగుణముగా ఒక స్వల్ప నిర్ణీత కాల వ్యవధిలో ఆసక్తిపరులకు ప్రాథమిక బైబిలు తరగతులు నిర్వహించుకోవటం వారి పరిధిలో ఉన్న అంశం. అయితే ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యము పొందిన క్రైస్తవ వేదాంత డిగ్రీలను బహుకరించక వేరొక పేరు / పేర్లతో ధృవీకరణ పత్రములులాంటివి బహుకరించటం సబబుగా ఉంటుంది. అప్పుడు పైన ప్రస్తావించిన ప్రమాణములు పాటించడం, పాటించకపోవడం వారి వ్యక్తిగత అంశం. గనుక ఈ విషయములు పరిశీలించమనవి.

**- శుభమ్**

## గ్రంథ పట్టిక


- అశోకా చంద్ర, క్వాలిటీ అష్యూరెన్స్ ఇన్ హైయ్యర్ ఎడ్యుకేషన్, 96.
- డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో, " హోంపేజ్", యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్, యాక్సస్డ్ జనవరి 20, 2016, http://www.ugc.ac.in/deb/index.html.
- పెగ్గీ బెల్ హెన్డ్రిక్సన్, "బోగస్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ అక్రిడిటింగ్ బాడీస్" రిసర్చ్, 20 జనవరి 2016
- జ్ఞాన రాజ్, "కరెంట్ ట్రెండ్స్ ఇన్ ఇవాంజలికల్ థియాలజికల్ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా," జర్నల్ ఆఫ్ నాటా 2/1 (మే 2012):51.
- జయరామ్, "హైయర్ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా: మాసిఫికేషన్ అండ్ చేంజ్," ఏషియన్ యూనివర్సిటీస్: హిస్టారికల్ పర్స్పెక్టివ్స్ అండ్ కాంటెపరరీ చాలెంజస్, 98.
- ప్రతిభా కన్నా, "ట్రాన్సిషనల్ ఎడ్యుకేషన్: ఇష్యూస్ అండ్ ఇంప్లికేషన్స్," ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా, 82.
- సిగా అర్లెస్, "థియోలజికల్ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా," టువార్డ్స్ ఇన్డిజీనియస్ మిషన్స్ అండ్ థియాలజికల్ ఎడ్యుకేషన్, 86.

1-15 మే 2017 క్రైస్తవనాదు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# సంఘానికి హింస? అరికట్టేదెలా?!

అన్ని సంఘములవారు ఏకమనస్సుతో ఎడతెగక ప్రార్థించినపుడు పరిశుద్ధాత్ముడు సువార్తకు విరోధముగా ఉన్న అన్ని ఆటంకములను తొలగించి మన దేశమందు సువార్త సమృద్ధిగా ప్రకటించబడుటకు మార్గములు సరాళము చేసి మన దేశమును ఆశీర్వదిస్తాడు.

1. అపొ.కా.1:12-14 నందు యేసుక్రీస్తు పరలోకమునకు ఆరోహణమైన పిమ్మట 11మంది అపొస్తలులు మరియు వారితోకూడ యేసు తల్లియైన మరియము, ఆయన సహోదరులును, కొందరు స్త్రీలును ఏకమనస్సుతో ఎడతెగక ప్రార్థన చేయుచుండిరి అని చదువుతున్నాము. ఇట్లు యేసుక్రీస్తు పరలోకమునకు ఆరోహణమైన పిమ్మట వీరంతా ఎడతెగక ప్రార్థించిన స్థలము యెరూషలేము దేవాలయము అని కూడా లూకా 24:51-53 నందు కలదు. వీరంతా యేసు పరిశుద్ధాత్మ వాగ్దానము నమ్మి ప్రార్థించారు (అపొ.కా.1:4-5).

అపొ.కా.2:1-4 ప్రకారము వారంతా పరిశుద్ధాత్మను పొందియును, ఆ తదుపరికూడ వారు ఏకమనస్కులై ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొని దేవుని స్తుతించేవారు అనునది అప్పటివారి ప్రత్యేకత (అపొ.కా.2:46). నేటి దేవాలయములో తప్పక కూడుకొని దేవుని స్తుతించుట మరియు ప్రార్ధనలు జరుగుచుండవలెను అనుదానికి అప్పటి సంఘమే మనకు మాదిరి. అట్లు నిరంతరము ప్రార్ధనలు, స్తుతులు ప్రతి దేవాలయములో జరిగించుట అది యేసుక్రీస్తుకూడ కోరుచున్నాడు (మత్తయి 21:13, 21:16).

పెంతెకోస్తు తరువాత మొదటిగా యూదులకే సువార్త ప్రకటించబడెను (అపొ.కా.2:5-47), సుమారు 3000మంది యూదులు యేసును అంగీకరించారు (అపొ.కా.2:41). అప్పటికి యూదుల నాయకులవలన (అనగా యూదుల సన్‌హెడ్రిన్ సభవలన) అపొస్తులులకు సమస్యలు లేకుండెను. మరియు యేసుయొక్క అపొస్తులులు మరియు యెరూషలేములోని సంఘ విశ్వాసులందరు యూదులైనందునను వారు తమ ప్రారంభపరిచర్య మరియు ప్రార్ధనలు మందిరములో (అనగా మందిర ఆవరణములో) జరిగించుకొనుటకు వీలుకలిగెను అని మనము గ్రహించాలి. మరియు ఆ దినములు అవి పెంతెకోస్తు పండుగ దినములు, కనుక రోమా సామ్రాజ్యమునందు వివిధ దేశములలో చెదరియున్న యూదులుకూడా వచ్చి ఈ యెరూషలేము మందిర ప్రాంగణములో నివసించేవారు. కనుక ప్రారంభమందలి మొదటి దినములలో అపొస్తలులు మరియు శిష్యులుకూడ ఆ మందిర ప్రాంగణములో కూడుకునేవారు అని ఒక భక్తుడు తన వ్యాఖ్యానములో రాసాడు.

2. యెరూషలేము సంఘమునకు ఆ తదుపరి హిసలు కలుగుట, దానికి పరిష్కారముగా అప్పటి సంఘము ఏకముగా ప్రార్థించుట.

ఆ దినములలో దేవుని వాక్యము ప్రకటింపబడుటనుబట్టి, దేవుడు జరిగించు సూచక క్రియలనుబట్టి సంఘము విస్తరించుచుండెను (అపొ.కా.4:4). కనుక యూదా మత పెద్దలు అపొస్తలులను చెరలో ఉంచి ఆ తదుపరి వారిని వాక్యము ప్రకటించకూడదని బెదిరించుట ప్రారంభించారు (అపొ.కా.4:3, 4:17-22). కాని అప్పుఇ సంఘము వారంతా సువార్త ప్రకటించుచున్న సేవకులకొరకు ప్రార్థించారు. ఈ ప్రార్థనలనుబట్టి యేసు శిష్యులు తిరిగి ధైర్యముగా వాక్యము బోధించారు (అపొ.కా.4:23-31). నేడును మన దేశములో దేవుని సేవకులు సువార్త ప్రకటించుచుండగా కొందరు వారిని బెదిరించుచు హింసించుచున్నారు. కనుక నేడును భారతదేశమందలి సంఘములన్నియు ఏకముగా మన దేశమందు సువార్త పరిచర్య జరిగించే సంస్థలన్నిటికొరకు, హింసలు అనుభవించుచున్న సేవకులకొరకు అత్యాసక్తితో సంఘ విభేదములు మానుకొని నిస్వార్ధముతో ఏకముగా ప్రార్థించినపుడు మన దేశమందును దేవుడు గొప్ప కార్యములు జరిగించి సువార్త పరిచర్యకున్న ఆటంకములన్నిటిని తొలగిస్తాడు.

3. మనమంతా ప్రార్థించినపుడు మన దేశములో సువార్తకు విరోధముగా ఉన్నట్టి ఏ కార్యమును ఫలించదు.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

యేసు ఆజ్ఞకు లోబడి అప్పటి సంఘము ఏక మనస్కులై ఆ తరువాత కూడ ప్రార్థన జీవితము కొనసాగించారు. కనుక ఈ సమయములో యెరూషలేములో మాత్రమే కాకుండా యెరూషలేము చుట్టునున్న పట్టణపు ప్రజలుకూడ వచ్చి వారంతా పేతురు పరిచర్యలో స్వస్థతలు పొందారు (అపొ.కా.5:12-16). ఇందునుబట్టి యూదుల పెద్దలు అందరూ మత్సరముతో నిండుకొని మరియొకసారి అపొస్తలులను బలత్కారముగా చెరసాలలో వేశారు. కాని అప్పటి సంఘము ప్రార్థించుచున్నందున ప్రభువు దూత రాత్రివేళ ఆ చెరసాల తలుపులు తీసి వారిని వెలుపలికి తీసుకొనివచ్చెననియు ఆ తరువాత అపొస్తలులు తిరిగి దేవాలయములోనికి వెళ్ళి మళ్ళీ వాక్యము బోధించారు అని అపొ.కా.5:17-21లో చదువగలము. కనుక నేడును సంఘములన్నియు ఏకముగా ప్రార్థించినప్పుడు దేవుడు మనకు తోడుగా ఉంటాడు. మరియు, మన దేశమందు సువార్త పరిచర్య ఆగకుండా సాగిపోతుంది అని మనము గ్రహించాలి (మత్తయి 28:18-20, మార్కు 16:15-18, మత్తయి 1:21-23).

ఆ తదుపరి అప్పటి యూదా మత పెద్దలు యేసు శిష్యులను చంపనుద్దేశించారు. కాని అట్లు కాకుండ వారు శిష్యులను కొట్టి బెదిరించారు. కాని అప్పటి సంఘము ప్రార్థించుచున్నందున శిష్యులు ఈ పర్యాయము దేవాలయములో మాత్రము కాకుండ ఇంటింటను సువార్త ప్రకటించారు (అపొ.కా.5:25, 5:40-42). కనుక మనమంతా ఏకముగా ప్రార్థించునపుడు మన దేశమందు ప్రతి ఇంట ఉండువారికందరికిని సువార్త ప్రకటింపబడునట్లు దేవుడు తన కార్యము జరిగిస్తాడు.

4. దేవుని సంఘము హింసలలోను ప్రార్థించుచుండగా మరి ఎక్కువగా అప్పటి దేశములలో సువార్త ప్రకటించబడునట్లు దేవుడు తన కార్యము జరిగించాడు కాని హృదయమును కఠినపరచుకొని దేవుని సంఘమును హింసించిన క్రూరులపై దేవుడు కఠిన తీర్పు విధించి వారిని శిక్షించాడు. నేడును సంఘమును హింసించు ప్రజలకు దేవుడు తీర్పు తీరుస్తాడు.

ఆ దినములలో సువార్త సత్యము ప్రకటించిన స్తెఫనును వారు రాళ్ళతో కొట్టి చంపారు. ఇట్టి హింసలనుబట్టి అప్పటి విశ్వాసులు భయముచే యెరూషలేము విడిచి యూదయ సమరయ దేశములయందు చెదిరిపోయిరి. ఈ విశ్వాసులు అట్లు చెదిరిపోయిన స్థలములలో వారు సువార్త వాక్యమును ప్రకటించారు అని అపొ.కా.8:1-4లో చదువగలము. కనుక విశ్వాసులకు హింసలు విస్తరించుచుండగా వారు మరి ఎక్కువగా సువార్త ప్రకటించుచుండిరి అని మనము నేర్చుకోగలము. కాని దేవుని ప్రజలను హింసించిన క్రూరమైన ఇశ్రాయేలు ప్రజలు 70 ఎ.డి.లో రోమియులు జరిగించిన యుద్ధములో చంపబడ్డారు. మిగిలిన ఇశ్రాయేలు ప్రజలు ప్రపంచములోని అనేక దేశములకు చెదరిపోయారు. ఇట్లు ఇశ్రాయేలీయులు 70 ఎ.డి.లో తమ దేశమును కోల్పోయి తిరిగి 1948లోనే అనగా 1878 సంవత్సరాల తరువాతనే వారు తమ దేశమును పొందగలిగారు. మరియు వారి మందిరము 70 ఎ.డి.లో ధ్వంసము చేయబడియుండగా నేటికిని యెరూషలేము ఒక భాగము అన్యుల స్వాధీనములో ఉండుటనుబట్టి వారు మందిరము కూడ కట్టలేక ఉన్నారు. ఇట్లు క్రూరమైన ఇశ్రాయేలు ప్రజలు నీతిమంతులను హింసించుటనుబట్టి వారికి ఇవి సంభవించునని యేసుక్రీస్తు ప్రవచన రీతిగా ముందుగానే చెప్పాడు (మత్తయి 23:35, 24:2).

నేడును యేసుక్రీస్తును విశ్వసించు దీనులను, నీతిమంతులను ఆదరించక వారిని హింసించువారు నిశ్చయముగా నిత్యనరకములో పడద్రోయబడుదురు (మార్కు 94:41,42, మత్తయి 25:41-45, ప్రకటన 22:15). కనుక వారిలో దేవుడు మారుమనస్సు కలిగించునట్లు మనమంతా వారికొరకు ప్రార్థించాలి.

5. నేటి సంఘము మన దేశముకొరకు ఆసక్తితో ప్రార్థించినపుడు మన దేశమందు సువార్తకు విరోధముగా ఉన్నట్టి ప్రజలలో మరియు నాయకులలోను దేవుడు గొప్ప మార్పు కలుగజేస్తాడు.

సౌలు యేసుక్రీస్తు శిష్యులను హత్యచేయుటయే లక్ష్యముగా ఎంచుకున్నాడు (అపొ.కా.9:1). కాని ఇతడు సమస్త ప్రజలవలన ఘనత నొందినవాడును, ధర్మశాస్త్ర ఉపదేశకుడునుగా గమలీయేలు పాదములయొద్ద కూర్చొని ధర్మశాస్త్రమును నేర్చుకున్నవాడు. అనగా ఇతను దేవునియందు భయభక్తులు కలిగి దైవిక జ్ఞానము పొందినవాడే (అపొ.కా.22:3-5, 24:14, అపొ.కా.5:34, గలతీ 1:14). కాని ఇతడు మొదట యేసే మెస్సీయ అని తెలియక యేసు శిష్యులను హింసించుచుండెను (1తిమోతి 1:13). కనుక యేసుక్రీస్తు అతనికి దర్శనమిచ్చి తన గొప్ప అపొస్తలుడుగా మార్చుకున్నాడు (అపొ.కా.9:3-18). కనుక నేడును మనము మన దేశముకొరకు ప్రార్థించినపుడు సువార్తకు శత్రువులుగా ఉన్న ప్రజలను తన సేవకులుగా మార్చుకుంటాడు అని గ్రహించి మన దేశముకొరకు ఆసక్తితో ప్రార్థించాలి.

6. సంఘము అత్యాసక్తితో ప్రార్థించినపుడు దేవుని పరిచర్య చేయు సేవకులు ప్రాణములను ఆయన కాపాడుతాడు.

యూదులను తృప్తిపరచుటకు హేరోదు అగ్రిప్పరాజు యేసు శిష్యుడైన పేతురును ఖడ్గముతో చంప ఆలోచించి అతనిని చెరలో వేయించాడు. కాని అతనికొరకు సంఘము అత్యాసక్తితో ప్రార్థించుచుండెను అని అపొ.కా.12:5, 12:12లో చదువగలము. ఇట్లు సంఘము ప్రార్థించగా దేవుడు తన దూతను పంపి పేతురును చెరనుండి విడిపించాడు (అపొ.కా.12:7-10). కనుక అది ప్రభుత్వ చెరసాల అయినను ఏసు సువార్తను అడ్డగించజాలదు అని విశ్వసించి, సువార్త పరిచర్య జరిగించి హింసలు అనుభవించుచున్న సేవకులకొరకు నేటి సంఘమును అత్యాసక్తితో ప్రార్థించాలి. ఇదే హేరోదు అగ్రిప్పరాజు, తన్ను తాను అతిశయించుకొనుచుండగా ఆ ప్రభువు దూత అతని మొత్తెను కనుక అతడు చచ్చెను అని అదే అధ్యాయములో చదువగలము (అపొ.కా.12:21-23). కనుక వారు రాజులైనను వారు క్రూరులైనపుడు దేవుడు వారిని శిక్షిస్తాడు.

7. పాత నిబంధనలోను దేవుని ప్రజలను రాజులు హింసించారు. కాని దేవుని ప్రజలు ప్రార్థించగా దేవుడు తన ప్రజలను రక్షించి కాపాడి శత్రు రాజులకు తీర్పు తీర్చాడు.

ఐగుప్తు దాసత్వమునుండి విడుదలపొందిన ఇశ్రాయేలీయులను తిరిగి వారిని బానిసత్వములో ఉంచుకొనుటకు ఫరోరాజు మరియు అతని సైన్యము వారిని వెంబడించిరి కాని ఇశ్రాయేలీయులు దేవుని మొఱ్ఱపెట్టగా దేవుడు ఎర్రసముద్రమును ఆరిన నేల మీదుగా ఇశ్రాయేలీయు సముద్రమును దాటిరి (నిర్గమ 14:10, 14,21) కాని ఫరో మరియు అతని సైన్యము ఆ సముద్రము దాట ప్రయత్నించి విఫలులై సముద్ర ప్రవాహములో అందరును కొట్టుకొనిపోయి చచ్చిరి (నిర్గమ 16:28). కనుక నేడు మనమును సంఘముగా ఏకమనస్సుతో ప్రార్థించినపుడు, దేవుడు మనకు తోడుగా ఉండి మన దేశమందు ప్రజలందరికి సువార్త ప్రకటించుటకు తగు ధైర్యమును ఇచ్చి మనకు ఒక మార్గము సిద్ధము చేస్తాడు ( అపొ.కా.4:31, మత్తయి 28:18-20).

ఒక చారిత్రక సంఘటన :

అష్షూరు మహా సామ్రాజ్యముయొక్క రాజైన సన్హెరీబు యూదా దేశముపై యుద్ధము ప్రకటించాడు (2రాజులు 18:17). హిజ్కియా దేవుని సన్నిధిని తన బట్టలు చింపుకొని గోనెపట్ట కట్టుకొని ప్రార్థించాడు (2రాజులు 19:1, 19:15-19). హిజ్కియా యెషయా ప్రవక్తను కూడా ప్రార్థించమని మనవి చేశాడు. ఈ ప్రార్థన ఫలితముగా రాత్రివేళ యెహోవా దూత దండులో జొచ్చి 1,85,000 మంది సైన్యముగల అష్షూరు సైనికులను హతము చేశాడు. సన్హెరీబు నీనెవె పట్టణమునకు తిరిగి వెళ్ళగా అతని కుమారులు అతని చంపిరి అని వ్రాయబడియున్నది (2 రాజులు 19:35-37). కనుక అన్ని సంఘములవారు నిస్వార్ధముతోను, ఏకమనస్సుతోను ప్రార్థించినపుడు నేడును దేవుని ప్రజలను బెదిరించి, హింసించువారిని దేవుడు తొలగిస్తాడు. తదుపరి సూచక క్రియలను, మహాత్కార్యములను జరిగించి మన దేశమందలి అనేకులను రక్షణలోనికి నడిపిస్తాడు.

మన రాజ్యాంగము ప్రకారము సువార్తను ప్రకటించుహక్కు మనము కలిగియున్నాము. కనుక మనమంతా ఏకమనస్సుతో ప్రార్థించి, దేవుని సహాయము పొంది మన దేశమందలి ప్రజలందరూ ఆశీర్వదించబడునట్లుగా అందరికీ సువార్త ప్రకటించాలి.

విజయనగరం

# 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ సపోర్ట్ మాకెంతో ఆదరణ : జి.విజయరాజు


మాట్లాడుతున్న ఎఐసిఎఫ్ అధ్యక్షులు గెద్దపాటి విజయరాజు మరియు పాల్గొన్న పెద్దలు

మే 2, విజయనగరం : ఎఐసిఎఫ్ సంస్థ అధ్యక్షులు గెద్దపాటి విజయరాజు రాష్ట్రపర్యటనలో భాగంగా ఈనెల రెండోతేదీన విజయనగరంలో దళిత క్రైస్తవులతో ఓ సభను ఏర్పాటు చేసారు. జిల్లాలోనున్న క్రైస్తవుల్లో దళితులు పాల్గొన్న ఈ సభలో ఎఐసిఎఫ్ తరపున తాను చేస్తున్న పోరాటాలను గురించి చెప్పుకొచ్చారు జి.విజయరాజు. ఈ కార్యక్రమ ఏర్పాటు సిమ్స్ సంఘం చేసింది. అంతేగాక సంఘం తరపున డా.ఆర్.ఎస్.జాన్ ఎఐసిఎఫ్ కు 25వేల రూపాయలిస్తానన్నారు ఒకవేళ సంఘం ద్వారా ఇవ్వడానికి అవకాశం లేకుంటే తానే ఇస్తాననీ అన్నారు. అలాగే పాల్గొన్న వారిలోను కొందరు ఎఐసిఎఫ్‌కు సపోర్ట్ చేసేందుకు ముందుకొచ్చారు.. వాగ్దానాలు చేసారు. ఈ కార్యక్రమం ఇంతలా సక్సెస్ అయినందుకు కారణం 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ అని, ఆయన అందించిన సహకారాన్ని మరువలేమన్నారు జి.విజయరాజు.


'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్



ఎఐసిఎఫ్ తరపున క్రైస్తవులైన దళితుల హక్కులకోసం గత 20 ఏండ్లగా పోరాటం చేస్తున్నానన్నారు విజయరాజు. అలాగే మరిన్ని విషయాల్లోను తమ పోరాటం కొనసాగుతుందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బిషప్ ఫిలోమోన్, రెవ.మధుమనోహర్, రెవ.పాల్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు
ప్రతి నెల రెండవ గురు, శుక్ర, శనివారములలో
ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు
ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు
సా॥ 5 గం॥ల నుండి రా॥ 8:30 ని॥ల వరకు
స్థలము: యు.పి.ఎఫ్. రాంనగర్ ఆలయములో జరుగును

సంపూర్ణ రాత్రి ప్రార్థన
ప్రతి నెల ఆఖరి బుధవారము
రాత్రి 9.00 గం॥ల నుండి ఉ॥ 5.00 గం॥ల వరకు
స్థలము: సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, సికింద్రాబాద్.

జీవపుమాటలు
టి.వి.కార్యక్రమము



ఆరాధన ఛానెల్ లో
ప్రతి రోజు ఉ॥ 2.00 గం॥లకు
కల్వరి ఛానెల్ లో
ప్రతి రోజు ఉ॥ 5.30 ని॥లకు మరియు ఉ॥ 10.00 గం॥లకు
రక్షణ ఛానెల్ లో
ప్రతి రోజు ఉ॥ 6.00 గం॥లకు
శుభవార్త ఛానెల్ లో
ప్రతి శుక్రవారము మ॥ 2.30 ని॥లకు
మెట్రో ఛానెల్ లో
ప్రతి రోజు రాత్రి 8.00 గం॥లకు మరియు ప్రతి సోమవారము ఉ॥ 7.00 గం॥లకు
గాస్పెల్ ఛానెల్ లో
ప్రతి రోజు ఉ॥ 10.30 ని॥లకు మరియు రాత్రి 7.00 గం॥లకు
ప్రేమ సాక్షి ఛానెల్ లో
ప్రతి రోజు రాత్రి 8.00 గం॥లకు

ప్రార్థన పూర్వకముగా అనుదిన వాగ్దానములతో సిద్ధపరచిన ఆకర్షణీయమైన తెలుగు మరియు ఇంగ్లీషు క్యాలెండరు యు.పి.ఎఫ్. ఆఫీస్‌లో లభ్యమగును. ప్రతి క్యాలెండరు వెల రూ.50/- మాత్రమే

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
1-9-52/E/3, ఈ-సేవకు ఎదురుగా ఉన్న గౌతమ్ హైస్కూల్ వీధి, మూడవ కుడి మలుపు, రాంనగర్, హైదరాబాద్-20. ఫోన్: 040-27624030, 27624031

యు.పి.ఎఫ్. సేవా కార్యక్రమాలు

ఆదివారము : ప్రభాత ఆరాధన
ఉ॥6.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు
: సండే స్కూల్
ఉ॥7.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు
స్థలము: యు.పి.ఎఫ్. రాంనగర్ ఆలయములో
: సాయంకాలపు ఆరాధనలు
"ఇంగ్లీష్ ఆరాధన"
సా॥4.00 గం॥ల నుండి 6.00 గం॥ల వరకు &
"తెలుగు ఆరాధన"
సా॥6.00 గం॥ల నుండి 8.30 ని॥ల వరకు
స్థలము: ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్.
సోమవారము : "మదర్స్ ఫెలోషిప్" మరియు "మెన్స్ ఫెలోషిప్"
సా॥6.00 గం॥ల నుండి రా॥8.30 ని॥ల వరకు
మంగళవారము : "దేవుని నామములు"
ఉ॥10.00 గం॥ల నుండి మ॥1.00 గం॥ వరకు
"బైబిల్ కాలేజి తరగతులు"
సా॥6.00 గం॥ల నుండి రా॥9.00 గం॥ల వరకు
బుధవారము : "బైబిల్ కాలేజి తరగతులు"
సా॥6.00 గం॥ల నుండి రా॥9.00 గం॥ల వరకు
గురువారము : "ప్రకటన గ్రంథ వ్యాఖ్యానము"
సా॥5 గం॥ల నుండి రా॥8.15 ని॥ల వరకు
శుక్రవారము : "ఉపవాస ప్రార్థన"
ఉ॥ 10 గం॥ల నుండి 1 గం॥ వరకు మరియు
సా॥5 గం॥ల నుండి 8.30 ని॥ల వరకు
శనివారము : "వృద్ధుల సహవాసము"
సా॥3.00 గం॥ల నుండి 6.00 గం॥ల వరకు
"యౌవనస్థుల కూడిక"
సా॥6.00 గం॥ల నుండి రా॥8.30 ని॥ల వరకు
ప్రతి రోజు ఉదయకాల ప్రార్థన ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు యు.పి.ఎఫ్. రాంనగర్‌లో జరుగును.

ప్రతి రోజు ఉదయము 5గం॥ల నుండి రాత్రి 9గం॥ల వరకు మందిరము తెరచి ఉంచుబడును. వ్యక్తిగతముగా ఆలయములో ప్రార్థనలు చేసుకొనవచ్చును. అవసరతల చొప్పున గృహ సందర్శనములు, రోగుల కొరకు ప్రార్థనలు జరుపబడును. 'దెబోరాస్వరం' పత్రిక చదివి దైవదీవెనలు పొందండి. జాయ్ చెరియన్ గారు ప్రసంగించిన 'దేవుని వెయ్యి నామముల ప్రసంగముల పుస్తకములు'(1 నుండి 7),పాటల సి.డి.లు, ప్రసంగముల ఆడియో సి.డి.లు, వి.సి.డి.లు మరియు 'విశ్వాస యాత్ర కీర్తనలు' (1000 పాటలు) పుస్తకము యు.పి.ఎఫ్. ఆఫీసులో మీకు లభ్యమగును.

యు.పి.ఎఫ్. ప్రార్థన గోపురములో ప్రతి రోజు ఉ॥ 5.00 గం॥ల నుండి రాత్రి 9.00 గం॥ల వరకు ప్రార్థన జరుగును. మీ ప్రత్యేక ప్రార్థన అవసరతలను మాకు తెలపండి.

యు.పి.ఎఫ్. పరిచర్య కొరకు ప్రార్థించగలరు.
www.joycherian.com
www.unitedpeoplesfellowship.org



MARANATHA THEOLOGICAL SEMINARY
(Formerly known as 'Maranatha Veda Patasala' - Hyderabad)
(A Ministry of Maranatha Visvasa Samajam)
మరనాత థియొలాజికల్ సెమినరి
హైదరాబాదు - HYDERABAD


Dr. Nireekshana Kancharla
Director - Maranatha Theological Seminary


Rev. G. Moses Choudary
Founder & President - Maranatha Visvasa Samajam

Courses - Accredited by ATA

| Course | Eligibility | Duration |
|---|---|---|
| Dip.Th | 10th Pass | 2 Years |
| B.Th | Inter Pass | 3 Years |

Education in both English & Telugu Medium
ఇంగ్లీషు & తెలుగులో బోధింపబడును

| M.Div Distance | B.Th/Any Recog. Degree | 3 Years |
|---|---|---|

(Accredited by CENABS - USA)


MTS Students 2016 - 2017


MTS Faculty


MTS Library

Admissions are in Progress
అడ్మిషన్లు జరుగుచున్నవి వెంటనే సంప్రదించండి
ఆసక్తి గల యువతీ యువకులు అప్లికేషన్ నిమిత్తం రూ. 100/- పంపి పొందగలరు

Director / Dean
Maranatha Theological Seminary
12-7-133/81/21, Raghavendra Nagar
Kukatpally, Hyderabad - 500072
Ph: 90113 33464, 98497 46464
Email: mtshyd2016@gmail.com

VOCATIONAL COURSES FOR WOMEN
స్త్రీలకు ప్రత్యేక వృత్తి విద్యా కోర్సులు
Painting Embroidery Computer Tailoring


పశ్చిమ గోదావరి జిల్లా

# రాజేష్ స్రవంతిల పెండ్లి వేడుక!


వధూవరులు రాజేష్, స్రవంతి

ఏప్రిల్ 29, తణుకు : స్థానిక రెడ్డి కళ్యాణ మండపంలో బిషప్ పిల్లి పీటర్ (విశాఖ) ఆధ్వర్యంలో రాజేష్ స్రవంతిల పెండ్లి వేడుకగా జరిగింది. పెండ్లికుమారుడు తణుకు ప్రాంతానికి చెందిన శ్రీమతి దేవాని విజయ, రాఘవరావు దంపతుల ఏకైక పుత్రుడు. పెండ్లి కుమార్తె విశాఖపట్నానికి చెందిన శ్రీమతి కుసుమ, క్రిష్ణారావు దంపతుల ఏకైక పుత్రిక. పెండ్లి కుమారుడు, కుమార్తెలిరువురూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లే. హైద్రాబాద్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు. హైద్రాబాద్ మియాపూర్, హైటెక్ సిటీ ప్రాంతంలో నివాసముంటున్న కట్టా జాకబ్ రాజు దంపతులు వివాహానికి పెద్దలుగా ఉంటూ కార్యక్రమాన్ని ఆద్యంతం నిర్వర్తించారు. స్థానిక పాస్టర్ యూదా యేసురత్నం వివాహ కార్యక్రమాన్ని నడిపించారు. ఎవరికీ ఏలోటూ లేకుండా చూసుకున్నారు. వివాహానంతరం విశాఖపట్నం దసపల్లా హోటల్లో మే 1వ తారాఖున రిసెప్షన్ ఏర్పాటు చేసారు వధువు తల్లిదండ్రులు. వివాహ కార్యక్రమంలో 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు మరియు వారి చిన్న కుమారుడు బ్రదర్ ధనరాజు తదితరులు పాల్గొన్నారు.


బిషప్ పి.పీటర్




కట్టా జాకబ్‌రాజు దంపతులు.. కుటుంబస్తులతో విశాఖపట్నం రిసెప్షన్లో వధూవరులు



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.